APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్
వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్
తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 139 | అక్టోబర్ 7 బుధవారం | 2026 | పేజీలు : 8 | వెల : 5 రూ.

చెన్నై పోర్టులో భారీగా చైనా బాణసంచా సీజ్.. రూ.12 కోట్ల సరుకు స్వాధీనం

చెన్నై పోర్టులో అక్రమంగా భారీగా దిగుమతి చేసిన చైనా బాణసంచాను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ డీఆర్ఐ జోనల్ యూనిట్ నుంచి అందిన సమాచారంతో అధికారులు చెన్నై పోర్టులోని పలు కంటైనర్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సుమారు రూ.12 కోట్ల విలువైన చైనా పైరోటెక్నిక్ బాణసంచా బయటపడింది. స్టేషనరీ, మెడికల్ గ్లౌజులు, ప్లాస్టిక్ క్లిప్స్, హెయిర్ బ్యాండ్స్, స్టోరేజ్ వార్డ్‌రోబ్స్, షూ ర్యాక్స్ వంటి వస్తువుల పేరుతో సరుకును దిగుమతి చేసినట్లు గుర్తించారు. అయితే ప్రకటించిన సరుకు వెనుక ఉన్న కార్టన్లలో చైనా బాణసంచాను దాచినట్లు డీఆర్ఐ అధికారులు గుర్తించారు. దీంతో భారీ మొత్తంలో బాణసంచాను స్వాధీనం చేసుకుని తదుపరి దర్యాప్తు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి లైసెన్సులు, అనుమతులు లేకుండానే ఈ బాణసంచాను దిగుమతి చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇటువంటి పైరోటెక్నిక్ సరుకుల దిగుమతికి డీజీఎఫ్‌టీ, పీఈఎస్ఓ అనుమతులు తప్పనిసరిగా ఉండటంతో పాటు ఎక్స్‌ప్లోసివ్స్ రూల్స్–2008 ప్రకారం నిర్దిష్ట నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. అయితే తప్పుడు డిక్లరేషన్ ఇవ్వడం, అసలు సరుకును దాచిపెట్టి ఇతర వస్తువుల పేరుతో దిగుమతి చేయడం ద్వారా అక్రమంగా సరుకును తరలించేందుకు ప్రయత్నించినట్లు అధికారులు గుర్తించారు.

భారత రక్షణ రంగంలో హిందుస్థాన్ షిప్ యార్డ్ కీలకపాత్ర: కేంద్ర మంత్రి రాజ్‌నాథ్

విశాఖపట్నం : దేశ రక్షణ రంగంలో హిందుస్థాన్ షిప్ యార్డ్ కీలకపాత్ర పోషిస్తోందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈరోజు(మంగళవారం) హిందుస్థాన్ షిప్‌యార్డ్‌లో తొలి ఫ్లీట్ సపోర్ట్ షిప్(FSS-1)కు 'సూర్య'గా నామకరణం చేసిన శిలాఫలకాన్ని కేంద్ర మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. పురాతన కాలం నుంచి నౌకాయాన, నౌకల ద్వారా వ్యాపారం కొనసాగిందని గుర్తుచేశారు. హిందుస్థాన్ షిప్ యార్డ్.. మారిటైమ్ కాన్ఫిడెన్స్‌గా ఉంటుందన్నారు. జల ఉష నౌక తయారీ నుంచి నేటి ఆధునిక నౌకల నిర్మాణం వరకు హెచ్‌ఎస్ఎల్ పయనం గొప్పదని కొనియాడారు. 2025లో హెచ్ఎస్ఎల్‌కు 'మినీ రత్న' హోదా వచ్చిందన్నారు. సముద్ర సంబంధిత నియమ నిబంధనలను అనుసరిస్తూ దేశ రక్షణతో పాటు ప్రపంచ సముద్ర జలాలను పరిరక్షిస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు. హిందుస్థాన్ షిప్‌యార్డ్ కేవలం నౌకల నిర్మాణ సంస్థ మాత్రమే కాదని.. దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేసే మార్గమని అన్నారు. 26 ఏళ్ల క్రితం రవాణా మంత్రిగా హెచ్ఎస్ఎల్ కోసం విశాఖకు వచ్చానని.. ఇప్పుడు రక్షణ మంత్రిగా హెచ్ఎస్ఎల్‌కు వచ్చానని తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్ ద్వారా మరింత నమ్మకం వస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ రంగానికి ఏపీ ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.

సౌదీకి పాక్-తుర్కియే రక్షణ..

మిడిల్ ఈస్ట్‌లో అసలు గేమ్ ఇప్పుడే మొదలైందా?

మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు కాస్త పెరగడమే ఆలస్యం.. మన పొరుగుదేశం పాకిస్థాన్‌కు మునుపెన్నడూ లేనంత రక్షణ పౌరుషం పొంగిపొర్లుతోంది. యెమెన్‌కు చెందిన హౌతీలు సౌదీ అరేబియా భూభాగాన్ని, విమానాశ్రయాలను లక్ష్యంగా చేసుకుంటామని బెదిరించగానే తాము ఉన్నామంటూ ఇస్లామాబాద్ రంగంలోకి దూకడం ఇప్పుడు అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక పెద్ద కామెడీగా మారింది. సొంత ఇంట్లో తినడానికి పిడికెడు మెతుకులు లేవు గానీ.. పొరుగుంటి భవంతికి సెక్యూరిటీ గార్డుగా మారతానంటూ పాక్ సగర్వంగా ప్రచారం చేసుకోవడం చూస్తుంటే 'మింగ మెతుకు లేదు కానీ మీసాలకు సంపెంగ నూనె' అన్న నానుడి పక్కాగా సరిపోతుంది. తమ దేశంలో నింగినంటే ద్రవ్యోల్బణం, పెరిగిపోతున్న నిరుద్యోగం, దివాలా తీయడానికి సిద్ధంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకోవడం పక్కనబెట్టి సౌదీని కాపాడేందుకు ఆర్మీని పంపుతామనడం పాక్ నాయకుల దౌత్యపరమైన అత్యుత్సాహానికి నిలువెత్తు నిదర్శనం. ఇజ్రాయెల్ ఎందుకు ఫైటర్ జెట్లను రంగంలోకి దించింది? మిడిల్ ఈస్ట్‌లో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. సౌదీ అరేబియా–హౌతీల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు బాబ్ అల్ మండేబ్ జలసంధి నుంచి గల్ఫ్ ప్రాంతం వరకు ప్రభావం చూపే పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సౌదీకి అండగా పాకిస్థాన్, తుర్కియే దళాలు రంగంలోకి దిగడం ఇప్పుడు కొత్త చర్చకు తెరతీశాయి. అసలు పాక్ ఎందుకు ఈ యుద్ధంలోకి వస్తోంది? సౌదీకి రక్షణ కల్పించేంత సైనిక సామర్థ్యం పాక్‌కు ఉందా? లేక ఇది ఆర్థిక ప్రయోజనాల కోసం ఆడుతున్న మరో దౌత్య పాచికనే అన్నది అందరికీ అర్థమైపోయింది. సౌదీకి కొత్త తలనొప్పి యెమెన్‌కు చెందిన హౌతీ గ్రూప్‌తో సౌదీ అరేబియాకు ఉన్న వైరం కొత్తది కాదు. అయితే తాజాగా పరస్పర దాడులు తీవ్రం కావడంతో పరిస్థితి మరోసారి ప్రమాదకరంగా మారుతోంది. ముఖ్యంగా బాబ్ అల్ మండేబ్ జలసంధి ప్రస్తావన రావడం అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ వాణిజ్యంలో కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటైన ఈ ప్రాంతంలో ఉద్రిక్తత పెరిగితే దాని ప్రభావం కేవలం సౌదీ, యెమెన్‌లకే పరిమితం కాదు. చమురు సరఫరా, షిప్పింగ్, బీమా వ్యయాలు, అంతర్జాతీయ వాణిజ్యంపై కూడా దాని ప్రభావం పడే అవకాశం ఉంటుంది. హౌతీలు సౌదీ గగనతలంలోకి విమానాలు రావద్దంటూ హెచ్చరించడం.. కింగ్ ఖాలిద్ ఎయిర్‌పోర్ట్, ఆరామ్‌కో రిఫైనరీ, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నామని ప్రకటించడం.. ఉద్రిక్తత ఏ స్థాయికి చేరిందో చెప్పకనే చెబుతోంది. పాక్ ఎంట్రీతో అసలు కథ మొదలు ఇక్కడే పాకిస్థాన్ ఎంట్రీ ఆసక్తికరంగా మారింది. సౌదీ అరేబియాకు సైనిక సహాయం అందించేందుకు పాక్, తుర్కియే సిద్ధమవడం మిడిల్ ఈస్ట్ రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. మక్కా ఒప్పందం ప్రకారం దళాలను పంపే అంశంపై చర్చలు జరగడం.. రియాద్‌లో విదేశాంగ, రక్షణ రంగ అధికారుల సమావేశాలు జరగడం వెనుక పెద్ద వ్యూహమే ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సౌదీ–పాక్–తుర్కియే మధ్య కుదిరిన రక్షణ అవగాహన మరింత ఆసక్తికరం. మూడు దేశాల్లో ఏదో ఒక దేశంపై దాడి జరిగితే.. దానిని మిగిలిన దేశాలపై జరిగిన దాడిగానే పరిగణించే విధంగా ఒప్పందం కుదిరింది. అంటే ఇది కేవలం సౌదీకి పాక్ అందించే సైనిక సహాయం కాదు. మూడు దేశాల మధ్య ఒక కొత్త భద్రతా కూటమికి ఇది బీజం కావచ్చన్న విశ్లేషణలు మొదలయ్యాయి. 'పాక్‌కు అంత సీన్ ఉందా?'.. నెటిజన్ల సెటైర్లు అయితే పాకిస్థాన్ రంగంలోకి దిగడంపై సోషల్ మీడియాలో భిన్నమైన స్పందన కనిపిస్తోంది. "సొంత ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న దేశం.. ఇప్పుడు సౌదీకి రక్షణ కల్పిస్తుందా?" అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. 'మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపెంగ నూనె' అన్న సామెతను గుర్తు చేస్తూ పాక్‌పై సెటైర్లు వేస్తున్నారు. ముందుగా తమ దేశంలోని ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించుకోవాలని కొందరు చురకలు అంటున్నారు. సౌదీ నుంచి లభించే ఆర్థిక ప్రయోజనాలు, పెట్టుబడులు, సహాయాన్ని దృష్టిలో పెట్టుకునే పాక్ ఈ నిర్ణయం తీసుకుంటోందన్న విమర్శలూ వినిపిస్తున్నాయి. అయితే ఈ విమర్శల వెనుక మరో కోణాన్ని కూడా చూడాలి. పాకిస్థాన్‌కు గల్ఫ్ దేశాలతో సైనిక, ఆర్థిక, దౌత్య సంబంధాలు దశాబ్దాలుగా ఉన్నాయి. కాబట్టి రియాద్‌కు భద్రతా సహకారం అందించడం ఇస్లామాబాద్‌కు పూర్తిగా కొత్త వ్యవహారం కాదు. పాక్‌కు లాభం ఏంటి? పాకిస్థాన్‌కు ఈ వ్యవహారంలో ప్రధానంగా మూడు ప్రయోజనాలు కనిపిస్తున్నాయి. మొదటిది ఆర్థిక ప్రయోజనం. సౌదీ అరేబియా పాకిస్థాన్‌కు కీలకమైన ఆర్థిక భాగస్వామి. పెట్టుబడులు, ఆర్థిక సహాయం, ఇంధన రంగ సహకారం వంటి అంశాల్లో రియాద్‌తో సంబంధాలు ఇస్లామాబాద్‌కు చాలా ముఖ్యమైనవి. రెండోది సైనిక ప్రభావం. సౌదీ భద్రతలో ప్రత్యక్ష పాత్ర పోషించడం ద్వారా పాక్ తన సైనిక సామర్థ్యాన్ని, ప్రాంతీయ ప్రాధాన్యతను మరోసారి చాటుకోవాలని చూస్తోంది. మూడోది దౌత్య ప్రయోజనం. అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్, సౌదీ, తుర్కియే వంటి శక్తుల మధ్య మిడిల్ ఈస్ట్‌లో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ సమయంలో సౌదీకి దగ్గరగా ఉండటం పాక్‌కు అంతర్జాతీయ దౌత్యంలో ఒక అదనపు బలం కావచ్చు. కానీ యుద్ధరంగం అంత ఈజీ కాదు అయితే ఇక్కడే అసలు ప్రశ్న. సౌదీకి సైనిక సహాయం అందించడం ఒక విషయం. హౌతీలతో ప్రత్యక్ష యుద్ధంలోకి దిగడం మరో విషయం. హౌతీలకు క్షిపణులు, డ్రోన్లు, సముద్ర మార్గాలపై దాడి సామర్థ్యం వంటి అంశాలు ఉన్నాయి. వీరితో పోరాటం సంప్రదాయ యుద్ధంలా ఉండదు. సముద్ర మార్గాలు, డ్రోన్లు, మిసైళ్లు, అసమాన యుద్ధ వ్యూహాలు కీలకంగా మారవచ్చు. అందువల్ల పాక్ తన సైనిక బలగాలను ఎంతవరకు.. ఏ విధంగా ఉపయోగిస్తుంది అన్నదే కీలకం. సౌదీ భూభాగంలో భద్రతా బాధ్యతలు చేపట్టడానికే పరిమితమవుతుందా? లేక హౌతీలపై ప్రత్యక్ష ఆపరేషన్లలో పాల్గొంటుందా? అనేది చూడాల్సి ఉంటుంది. తుర్కియే ఎందుకు కీలకం? ఈ సమీకరణంలో తుర్కియే పాత్రను కూడా తక్కువ అంచనా వేయలేం. రక్షణ పరిశ్రమలో వేగంగా ఎదుగుతున్న తుర్కియే డ్రోన్లు, రక్షణ సాంకేతికత, సైనిక అనుభవం విషయంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. సౌదీతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడం ద్వారా ఆ దేశం మిడిల్ ఈస్ట్‌లో తన ప్రభావాన్ని పెంచుకోవాలని చూస్తోంది. అంటే పాక్ సైనిక మానవ వనరులు, తుర్కియే సాంకేతిక–రక్షణ సామర్థ్యం, సౌదీ ఆర్థిక శక్తి.. ఈ మూడు కలిస్తే ఒక కొత్త ప్రాంతీయ భద్రతా సమీకరణం ఏర్పడే అవకాశం ఉంది. ఇది హౌతీలతో యుద్ధమేనా? లేక పెద్ద గేమ్‌కు ఆరంభమా? ప్రస్తుతం కనిపిస్తున్న పరిణామాలను కేవలం సౌదీ–హౌతీ ఘర్షణగా చూడటం సరిపోదు. మిడిల్ ఈస్ట్‌లో అమెరికా పాత్ర, ఇరాన్ ప్రభావం, హౌతీలకు లభిస్తున్న మద్దతు, సౌదీ–తుర్కియే సంబంధాలు, పాక్ ఆర్థిక అవసరాలు.. ఇవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. సౌదీపై దాడులు పెరిగితే పాక్, తుర్కియే ప్రత్యక్షంగా స్పందిస్తాయా? ఒకవేళ స్పందిస్తే ఇరాన్ ఎలా రియాక్ట్ అవుతుంది? హౌతీలు తమ దాడులను మరింత విస్తరిస్తారా? సముద్ర మార్గాల భద్రతకు ముప్పు ఏర్పడుతుందా? ఈ ప్రశ్నలకు వచ్చే సమాధానాలే మిడిల్ ఈస్ట్ భవిష్యత్ సమీకరణాలను నిర్ణయించనున్నాయి. పాకిస్థాన్ సౌదీకి అండగా నిలవడం వెనుక కేవలం 'స్నేహం' మాత్రమే ఉందని చెప్పడం కష్టం. ఇందులో భద్రత, ఆర్థిక ప్రయోజనాలు, సైనిక ప్రభావం, ప్రాంతీయ దౌత్యం.. అన్నీ కలిసే ఉన్నాయి. అదే సమయంలో పాక్‌పై వస్తున్న 'సొంత ఇంటిని చక్కదిద్దుకోలేని దేశం.. ఇతరులకు రక్షణ ఏంటి?' అన్న విమర్శలు కూడా రాజకీయంగా ఆసక్తికరమే. అయితే అసలు పరీక్ష మాటల్లో కాదు.. యుద్ధరంగంలో ఉంటుంది. హౌతీలపై పోరులో పాక్ నిజంగా ఎంత దూరం వెళ్తుంది? తుర్కియే ఎంతవరకు మద్దతు ఇస్తుంది? సౌదీ–పాక్–తుర్కియే కూటమి కేవలం రక్షణ ఒప్పందంగానే మిగులుతుందా? లేక మిడిల్ ఈస్ట్‌లో కొత్త శక్తి సమీకరణానికి నాంది పలుకుతుందా? ప్రస్తుతం ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం ఒక్కటే మిడిల్ ఈస్ట్‌లో అసలు గేమ్ ఇప్పుడే మొదలైందా? అంటే ఔననే అంటున్నారు.. అసలు కథేంటంటే ఈ ఆపద్బాంధవ పాత్ర వెనుక ఉన్నది రక్షణ ఆరాటం కాదు రియాద్ నుంచి అందే రియాల్స్ మోజు మాత్రమే. సౌదీ ఇచ్చే అప్పులు, ఉచిత చమురు, ఆర్థిక ప్యాకేజీల కోసం ఎంతటి సాహసానికైనా సై అనే పాకిస్థాన్ ఇప్పుడు "మూడు దేశాల్లో దేనిపై దాడి జరిగినా అందరిపై జరిగినట్లే" అంటూ నాటో తరహా బిల్డప్ ఇవ్వడం చూసి నెటిజన్లు పకపకా నవ్వుకుంటున్నారు. దీనికి తోడు రక్షణ సాంకేతికతను నమ్ముకుని తుర్కియే కూడా ఈ గేమ్‌లోకి రావడంతో ఒకరి దగ్గర డబ్బు, ఇంకొకరి దగ్గర డ్రోన్లు, మరొకరి దగ్గర ఖాళీగా ఉన్న సైనిక బలగాలు కలిపి ఒక విచిత్రమైన కూటమిని తయారుచేస్తున్నారు. అయితే సౌదీలో ఉంటూ పారామిలిటరీ సేవలు అందించడం వేరు, డ్రోన్లు, మిసైళ్లతో మెరుపు దాడులు చేసే హౌతీలతో ప్రత్యక్షంగా యుద్ధం చేయడం వేరు అనే చిన్న సత్యాన్ని పాక్ మర్చిపోతున్నట్లుంది. హౌతీల అసమాన యుద్ధ వ్యూహాల ముందు నిలబడటం మాటటుంచి ఇరాన్ ఆగ్రహానికి గురైతే పరిస్థితి ఏంటనేది ఇస్లామాబాద్ ఆలోచించడం లేదు. ఏది ఏమైనా తన ఇంటి కప్పు కారిపోతున్నా పట్టించుకోకుండా పక్కింటికి వెళ్ళి రక్షణ కవచంలా నిలబడతానని బాకా ఊదుతున్న పాకిస్థాన్ దౌత్య క్రీడ అంతర్జాతీయ వేదికపై ఒక సరదా నాటకాన్ని తలపిస్తోంది. ఈ వ్యూహాత్మక డ్రామా చివరికి పాక్‌కు ఆర్థికంగా దారితీస్తుందో లేక యుద్ధంలోకి లాగి మరింత ముంచుతుందో చూడాలి.

2027 మరింత దారుణం... సూపర్ ఎల్ నినో భయంకరం !



ఎల్ నినో ఏమిటో తెలియదు కొత్త పదం అనుకున్నారు. కరువుకు ఇంగ్లీష్ లో మరో పేరు అని కూడా భావించారు. కానీ ఎల్ నినో దేశంలో తన ప్రతాపం ఏ తీరున చూపించిందో 2026 లో అంతా చూశారు. నైరుతి రుతు పవనాలను అమాంతం మింగేసింది. తుపాను వానలు తప్పించి మామూలు గా వాన చుక్క జాడ లేదు. ఇక అక్టోబర్ లో సైతం ఉక్కపోతలు వేసవిని తలపించే విధంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అయితే మరో నెల నుంచి సూపర్ ఎల్ నినో మొదలవుతుందని అంటున్నారు. ఇది ఎంతదాకా అంటే 2027 ఫిబ్రవరి చెబుతున్నారు. అయితే దాని ప్రభావం 2027 మొత్తం మీద భారీగా ఉండబోతోంది అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దాంతో ఉన్నాళ్ జాగ్రత్త అన్న కోట్లది మంది దేశ ప్రజలకు జారీ అవుతున్న హెచ్చరిక. ఇవి కేవలం హెచ్చరికలు కావు బతుకు సాఫీగా నడిచేందుకు చేసే దిశా నిర్దేశాలుగా చూడాల్సి ఉంది. ఎల్ నినో అంటే ఇపాటికే అర్థం అయింది కదా. వర్షాభావం నూరు శాతం ఉంటుంది. పంటలు అప్పుడే పండవు. దాంతో ఆహార ఉత్పత్తులకు దెబ్బ పడుతుంది. వ్యవసాయ దిగుబడి తగ్గిపోతుంది. వీటితో పాటు తాగు నీటికి సైతం కటకటలాడే పరిస్థితి వస్తుంది. ఒక్క ముక్కలో చెప్పాలి అంటే దుర్భరమైన పరిస్థితులు తలెత్తుతాయి. మరి వియాన్ని తలపించే ఈ పరిస్థితుల్లో ఏమి చేయాలి అన్నదే చూడాలి. ఇప్పటి నుంచే బియ్యాన్ని పదిలం చేసుకోవాలి. ఎందుకంటే నాలుగు నెలల తేడాలో సన్నబియ్యం ధరలు పాతిక శాతం పెరిగాయి. దాంతో రానున్న కాలంలో ఈ రేటు మరింతగా పెరిగే అవకాశాలు ఉంటుందని అంటున్నారు. అవసర ఆర్భాటాలు వద్దు : పేద మధ్యతరగతి కుటుంబాలు ముఖ్యంగా మరో ఏడాది పాటు అయినా ఖర్చులను అదుపు చేసుకోవాలి. అలాగే పొదుపుగా ఉండాలని సామాజికవేత్తలు సూచిస్తున్నారు. వృథా ఖర్చులు పెట్టకుండా అవసరం చూసి మరీ రూపాయి తీయాలని కోరుతున్నారు. అవసరం వేడుకలకు చెక్ చెప్పాలి. అలాగే ఇప్పుడు పెద్ద ఎత్తున చేయదల్చిన కూడా నిలుపు చేసుకోవాలి. ప్రతీ రూపాయిని చాలా జాగ్రత్తగా ఆచీ తూచీ ఖర్చు చేయాలని సూచిస్తున్నారు. భారీ కొనుగోళ్ళు వాయిదా కనీసం ఒక ఏడాది పాటు అయినా ఖరీదైన కొనుగోళ్లకు స్వస్తి చెప్పాలి. కార్లు కొనడం, ఇళ్ళు కట్టాలనుకోవడం, ఫ్లాట్లు కొనుక్కోవడం వంటి వాటిని వీలైనంత వరకూ వాయిదా వేయాలని కోరుతున్నారు. అంతే కాదు మరమ్మతులు చేయడం వంటివి పెట్టుకున్నా భారీ ఖర్చుగానే అవుతుందని అంటున్నారు. ఇక వాహనాలు నడిపే వారు ఇంట్లో ద్విచక్ర వాహనాలు ఉంటే వాటినే వాడుకోవాలని సూచిస్తున్నారు. పెట్రోల్ ధరలు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. వీలైనంత వరకూ నడక అలవాటు చేసుకోవడం లేదా సైకిల్ మీద అయినా వెళ్ళే ప్రయత్నం చేస్తే మేలు అని అంటున్నారు. కరెంట్ బిల్లు కడుతున్నాం కదా అని ఇష్టం వచ్చినట్లుగా వాడేస్తే రేపటి రోజున కనీస అవసరాలకు కూడా కరెంట్ కి కటకటలాడాల్సి ఉ ంటుంది. జల విద్యుత్ ఉత్పత్తి ఎల్ నినో ప్రభావంతో గణనీయంగా తగ్గే చాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల ఇక్కడ కూడా పొదుపు అవసరం అని గుర్తు చేస్తున్నారు. ఇక 2026లో చలికాలం ఉండదని ఇప్పటికే శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 2027లో కూడా సూపర్ ఎల్ నినో ప్రభావంతో మరింతగా గరిష్ట ఉ ష్ణోగ్రతలు నమోదు అవుతాయని అంటున్నారు. దాంతో మండే ఎండలతో సావాసం చేయాల్సి వస్తుందని అంటున్నారు. మొత్తం మీద ఎల్ నినో టూ సూపర్ ఎల్ నినో వైపుగా సాగే ప్రయాణం మీద మాత్రం భయంకరమైన అంచనాలు ఉన్నాయి. అందువల్ల చేతిలో ఉన్న రూపాయిని కాపాడుకుంటూ వనరులు అన్నీ పొదుపుగా కాపాడుకుంటూ ఈ గండం గట్టెక్కాలని సామాజిక వేత్తలతో పాటు అంతా సూచిస్తున్నారు.

హద్దులు దాటితే యుద్ధమే

పవన్ సంచలన వ్యాఖ్యలు !

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కడప జిల్లా ప్రొద్దుటూరు బహిరంగ సభలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎలా మాట్లాడుతాను అన్నది తెలిసిందే అని సభికులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అయితే ప్రస్తుతానికి రాజకీయాలు వద్దు అని ఇది కేవలం అభివృద్ధి సభ మాత్రమే అని ఆయన అన్నారు. సభకు వచ్చిన జనాల ఆవేశం ఉత్సాహం తనకు అర్థం అవుతున్నాయని ఆయన అంటూ తన నుంచి ఆవేశ ప్రసంగాలు మాత్రం కోరవద్దని ఆయన చెప్పుకొచ్చారు. ఒక విధంగా పవన్ చేసిన ఈ వ్యాఖ్యలు అయితే చర్చకు తావిస్తున్నాయి. ఇది యుద్ధం సమయం కాదు, అందుకే ఇపుడు శాంతిగానే మాట్లాడుతాను అని పొద్దుటూరు సభలో పవన్ కళ్యాణ్ కామెంట్స్ చేశారు. ఇది అభివృద్ధి సభ అని ఆయన గుర్తు చేశారు. రాజకీయ సభ కానే కాదని ఆయన స్పష్టం చేశారు. పైపెచ్చు రాయలసీమ అభివృద్ధికి సంబంధించిన సభ అని ఆయన చెప్పడం గమనార్హం అందువల్ల తాను సాఫ్ట్ టోన్ తోనే మాట్లాడుతాను అని పవన్ చెబుతూ సభలో అలాగే మాట్లాడారు. ఆయన ఎక్కువగా తన శాఖకు సంబంధించిన అంశాల గురించి మాట్లాడారు, అలాగే రాయలసీమకు అమరజీవి జలధార జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల ద్వారా కలిగే మేలు గురించి వివరించారు. ఏవరైనా యుద్ధం వచ్చినప్పుడే మాట్లాడాలని పవన్ అన్నారు. అవతలివారు హద్దులు మీరితే యుద్ధం చేయాల్సిందే అని పవన్ స్పష్టం చేశారు. అంతే కాదు గొడవలు వచ్చినప్పుడు హద్దులు దాటినప్పుడు నేను ఎలా మాట్లాడతానో మీ అందరికీ తెలుసు అని కూడా చెప్పుకొచ్చారు. ఎన్నికల సమయంలో తన ప్రసంగం వేరేగా ఉంటుందని పవన్ వ్యాఖ్యానించారు. అయితే ప్రస్తుతం శాంతి కావాలి, అలాగే అభివృద్ధి జరగడం ముఖ్యం అని ఆయన అన్నరు. పైగా ఇది ప్రభుత్వ అధికారిక అభివృద్ధి కార్యక్రమం కాబట్టి బాధ్యతాయుతంగా శాంతిగా కేవలం అభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడతానని పవన్ స్పష్టం చేశారు. రాయలసీమ పౌరుషం అంటే కేవలం గొడవలు పడటం కాదని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే నిజమైన పౌరుషమని పవన్ పిలుపునిచ్చారు. పవన్ చేసిన ఈ కామెంట్స్ ని బట్టి చూస్తే ఆయన ఒక కీలకమైన సందేశమే ఇచ్చారని అంటున్నారు. ప్రభుత్వ సభలలో అభివృద్ధి గురించి మాత్రమే ఎవరైనా మాట్లాడాలని రాజకీయ ప్రసక్తి లేకుండా చూసుకోవడం మేలు అన్నట్లుగా ఆయన మాటలు ఉన్నాయని అంటున్నారు. నిజంగా అది మంచి పరిణామమే. ప్రభుత్వం తరఫున బాధ్యతలు నిర్వహిస్తున్న వారు అభివృద్ధి గురించి మాట్లాడితేనే జనాలకు అన్ని విషయాలు తెలుస్తాయి. అదే సమయంలో ప్రత్యర్థుల మీద విమర్శలు చేయడం ద్వారా అసలు అంశాలు పక్క దారి పడతాయన్నది ఉంది. పవన్ తీరు చూస్తే ఆయన గత కాలం రాజకీయ నాయకులు అనుసరించిన హుందా అయిన రాజకీయాన్నే అనుసరిస్తున్నారు అని అంటున్నారు. ఆయన సభలలో ఎక్కడా విమర్శల జోలికి పోవడం లేదు, తాము ఏమి చేశాం, ఏమి చేయబోతున్నారు మాత్రమే చెబుతున్నారు. దీని వల్ల కేవలం పార్టీ జనాలకే కాదు అన్ని వర్గాల మన్ననలు పొందడమే కాదు స్పీచ్ కూడా అందరికీ చేరుతుందని అంటున్నారు. మొత్తానికి పవన్ మార్క్ స్టేట్మెంట్ అయితే అన్ని రాజకీయ పార్టీలకు దేశంలో కూడా అవలంబించడం అవసరం అని తెలియచేస్తోంది అంటున్నారు.

కేంద్ర మంత్రులకు బీజేపీ షాక్... విస్తరణకు రెడీ ?

కేంద్ర మంత్రివర్గ విస్తరణ తొందరలోనే జరుగుతుందా అంటే దానికి బలమైన సంకేతాలనే బీజేపీ పెద్దలు ఇచ్చారని అంటున్నారు. ప్రస్తుతం కేంద్ర మంత్రి వర్గంలో కొనసాగుతున్న కొందరి విషయంలో బీజేపీ హైకమాండ్ అనుసరించిన వైఖరితో విస్తరణకు వేళాయేరా అన్నది హస్తిన వర్గాల భోగట్టా. రాజ్యసభ సభ్యత్వం ముగిసిన కేంద్ర మంత్రులకు తిరిగి పొడిగించకపోవడంతో వారంతా త్వరలో మాజీలు కానున్నారని అంటున్నారు. అంతే కాదు ఏ సభలో కూడా సభ్యులు కానీ వారిని మంత్రివర్గంలో కొనసాగించే పరిస్థితి ఉండదు, దీంతో మంత్రి వర్గ విస్తరణ కోసమే ఈ విధంగా బీజేపీ పెద్దలు కీలక నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ఇదిలా ఉంటే రాజ్యసభ సీటు దక్కకుండా కేంద్ర మంత్రి వర్గంలో కొనసాగుతున్న వారిలో కేంద్ర మంత్రులు హర్దీప్ పురి, బీఎల్ వర్మ తదితరులు ఉన్నారని అంటున్నారు. ఉత్తరప్రదేశ్ కోటాలో ఖాళీ అవుతున్న స్థానాలకు బీజేపీ ఎనిమిది మంది అభ్యర్థులతో కూడిన కొత్త జాబితాను విడుదల చేసింది. ఈసారి పాత ఎంపీలు ఎవరికీ మళ్లీ అవకాశం ఇవ్వకుండా కొత్త వారికే ఎంపిక చేయడం విశేషం. దాంతో కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, కేంద్ర సహాయ మంత్రి బీఎల్ వర్మలను రాజ్యసభకు తిరిగి పంపించకుండా పక్కన పెట్టారు. ఇక ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా ఉన్న వీరిద్దరి పదవీ కాలం 2026 నవంబర్ 25తో ముగుస్తుంది. రాజ్యాంగ నిబంధనల (ఆర్టికల్ 75(5)) ప్రకారం చూస్తే కనుక లోక్‌సభ లేదా రాజ్యసభ సభ్యుడిగా లేని వ్యక్తి గరిష్టంగా ఆరు నెలల పాటు మంత్రిగా కొనసాగవచ్చు. అందువల్ల నవంబర్‌లో వీరి పదవీ కాలం ముగిసిన తర్వాత కూడా మరో ఆరు నెలల పాటు ఎలాంటి ఆటంకం లేకుండా మంత్రివర్గంలో కొనసాగే సాంకేతిక అవకాశం ఉంది అని అంటున్నారు. అయితే బీజేపీ పెద్దలు అంత సమయం తీసుకోరని ఈ నవంబర్ లోగానే కేంద్ర మంత్రి వర్గాన్ని విస్తరిస్తారని అంటున్నారు. అపుడు ఈ ఇద్దరు కేంద్ర మంత్రులు తమ పదవులను కోల్పోతారు అని అంటున్నారు. అదే సమయంలో వీరి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పిస్తారని కూడా ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉంటే యూపీలో మొత్తం ఎనిమిది సీట్లకు గానూ బీజేపీ రాజ్యసభ ఎన్నికల అభ్యర్థుల ఎంపిక చూస్తే సామాజిక ప్రాంతీయ సమీకరణాలకు ప్రాధాన్యతను ఇచ్చింది. అలాగే కొత్త ముఖాలను బరిలోకి దించింది. ధర్మపాల్ సింగ్, రాధాకాంత్ ఓర్ఝా, ప్రకాశ్ పాల్, విద్యాసాగర్ సోన్‌కర్, గోపీ కృష్ణ పాండే, ప్రియాంక సింగ్ రావత్, రామ్ ప్రతాప్ సింగ్ చౌహాన్, శ్రుతి గంగ్వార్‌లను అభ్యర్థులుగా బీజేపీ అధిష్ఠానం ప్రకటించింది. మరి కొందరి విషయంలో : కేవలం ఈ ఇద్దరు కేంద్ర మంత్రులే కాకుండా మరి కొందరి విషయంలో కూడా బీజేపీ అధినాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంటుంది అని అంటున్నారు. వయో భారంతో పాటు పని తీరు ఇతర అంశాల ఆధారంగా కనీసంగా డజన్ మందిని కేంద్ర కేబినెట్ నుంచి తప్పిస్తారు అని ఊహాగానాలు అయితే ప్రచారంలో ఉన్నాయి. అదే విధంగా కొత్త వారికి యువతకు ఎక్కువగా కేంద్ర మంత్రి వర్గంలో స్థానం దక్కవచ్చు అని ప్రచారం అయితే జోరుగా సాగుతోంది.

జగన్ ఇండియా కూటమిలోకి బీజేపీ లెక్క వేరు ?

ఏపీ రాజకీయాల మీద పూర్తి ఆధిపత్యం ఎవరికి ఉంది అంటే కచ్చితంగా బీజేపీకి అని చెప్పుకోవాలి. ఆ పార్టీలి ఏపీ పెద్దగా ఓటూ చోటూ ఇవ్వలేదు. అయినా కానీ ఏపీ రాజకీయం బీజేపీకి ఈ రోజుకీ అనుకూలమే అని చెప్పాల్సిందే. నూరు శాతం ఎంపీ సీట్లు ఒక విధంగా ఆ పార్టీ ఖాతాలోనే ఉన్నట్లు లెక్క. వైసీపీ ఏపీ స్థాయిలోనే విమర్శలు చేస్తుంది. అది కూడా టీడీపీ జనసేనల మీదనే. బీజేపీని ఏమీ అనడం లేదని గుర్తు చేస్తున్నారు. ఇక బీజేపీ లోకల్ లీడర్స్ సమయానుసారం విమర్శిస్తారు. ఇక లేటెస్ట్ గా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అయితే జగన్ మీద ఘాటుగానే విమర్శలు చేశారు. ఇదే ఇపుడు హాట్ టాపిక్ గానే ఉంది అంటున్నారు. జగన్ జాతీయ రాజకీయాల్లో న్యూట్రల్ స్టాండ్ ని అనుసరిస్తున్నట్లుగా ఉన్నా ఆయన ఎన్డీయే వైపు కొంత మొగ్గుతున్నారు అని పలు కీలక బిల్లుల ఆమోదం సందర్భంగా వైసీపీ తీరు చాటిచెప్పింది అని గుర్తు చేస్తారు. అంతే కాదు మోడీని కానీ అమిత్ షాని కానీ పెద్దగా విమర్శించిన దాఖలాలు లేవు అని చెబుతారు. ఈ నేపథ్యంలో ఇటీవల మాత్రమే కేంద్ర ఎన్నికల సంఘం తీరు పట్ల జగన్ ట్వీట్ ద్వారా ఘాటుగానే వ్యాఖ్యలు చేశారు. అదే ఇపుడు వైసీపీ వైఖరి ఏమిటి అని జాతీయ స్థాయిలో చర్చకు ఆస్కారం కల్పిస్తోంది. అయితే ఇదొక్కటే సరిపోతుందా ఇంకా బలమైన ఆధారాలు ఉదంతాలు ఉ న్నాయా అంటే బాహాటంగా అయితే లేవు కానీ వైసీపీ అన్న పార్టీ తన రాజకీయ ఉనికిని చాటుకుంటూ ఏపీలో నిలబడాలి కాబట్టి రెండవ వైపు చూసినా చూడవచ్చు అన్నదే ఒక చర్చ. ఎన్డీయేతో ఎటూ టీడీపీ జనసేన జట్టుగా ఉన్నాయి కాబట్టి వైసీపీకి జాతీయ స్థాయిలో ఒక అండ ఉండాలంటే ఇండియా కూటమితో నడవడం తప్పదు అన్నది రాజకీయ విశ్లేషకుల మాట. మరి వైసీపీకి ఆ ఆలోచన ఉందా లేదా అంటే అది ఈ రోజు దాకా బాహాటం కాలేదనే చెబుతున్నారు. అయితే వైసీపీ ఆప్షన్లు అన్నీ ఓపెన్ గా ఉంచుకుంటుందని అంటున్న వారూ ఉన్నారు. 2029 ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాదు అన్నది అయితే బలమైన విశ్లేషణగా ఉంది. ఎందుకంటే బీజేపీ మూడు టెర్ముల నుంచి అధికారంలో ఉండడం, యాంటీ ఇంకెంబెన్సీ పెరగడం, అదే సమయంలో ఇండియా కూటమి పుంజుకోవడం వంటి పరిణామాల వల్ల ఈసారి ఏ పార్టీకే కాదు కూటమికి కూడా మ్యాజికి ఫిగర్ కి సరిపడా సీట్లు దక్కవని అంటున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ పార్టీలు రెండూ అయినా బీజేపీ కాంగ్రెస్ అలెర్ట్ గానే ఉంటాయని అంటున్నారు. తమ మిత్రులను ఇంకా పెంచుకోవడం, వీలైనంతవరకూ వైసీపీ వంటి న్యూట్రల్ పార్టీలను దగ్గరకు చేర్చుకోవాలని చూస్తాయని అంటున్నారు. ఈ క్రమంలో అన్నీ లోతుగా ఆలోచిస్తున్న వైసీపీ అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటుంది అని అంటున్నారు. ఇదిలా ఉంటే బీజేపీ వ్యూహాలు దేశవ్యాప్తంగా ఒకలా ఏపీలో మరొకలా ఉంటూ వస్తున్నాయి. ఏపీ బీజేపీకి యూపీ కంటే ఎక్కువగా రాజకీయ భరోసా ఇచ్చే స్టేట్ గా చెబుతారు. యూపీలో అయినా సగానికి సగం విపక్షం తీసుకుంటుంది. ఏపీలో అలా కాదు సెంట్ పర్సెంట్ గా తమకే మద్దతు అన్న ధీమా కమల దళానికి ఉంది. ఇక సౌత్ లో కాంగ్రెస్ అన్ని రాష్ట్రాలలో ఉంది. ఒక్క ఏపీలోనే ఖాతా తెరవలేదు. వైసీపీతో పొత్తు ఉంటే కనుక కచ్చితంగా ఎదుగుతుంది. అది జాతీయ స్థాయిలో కాంగ్రెస్ గ్రాఫ్ ని సీట్ల బలాన్ని పెంచుతుంది. ఆ ప్రమాదం నేరుగా వచ్చి తాకేది బీజేపీకే. అందుకే ఏపీలో వైసీపీ కదలికలను బీజేపీ కూడా వ్యూహాత్మకంగానే గమనిస్తూ ఉంటుందని అంటున్నారు. 2029 లో రాజకీయ తులాబారంలో ఎవరెటు అన్నదే అధికారం తెచ్చి పెడుతుంది. దాంతో ఏపీ మీద బీజేపీ ఫోకస్ మరింతగా పెరిగే సీన్ అయితే ఉంది అని అంటున్నారు.

వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వరుణ జపాలు

ఆత్రేయపురం (జిఎస్ బి వార్త) అక్టోబర్ 6 : కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో వరుణ జపాలు, వరుణ సూక్తుల కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. లోకకల్యాణం, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ప్రత్యేకంగా వరుణ జపాలు, వరుణ సూక్తులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు,వేద పండితులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆదుకునే తత్వమే నిజమైన ఆధ్యాత్మికత

దూసర్లపూడి రమణరాజు

కాకినాడ సిటీ అక్టోబర్ 6 జి ఎస్ బి వార్త : ఆపదలో ఉన్న తోటివారిని ఆదుకోవడాన్ని మించిన ఆధ్యాత్మిక సేవ మరొకటి లేదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. వివేకా అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో స్కూలు పిల్లల ఆటో డ్రైవర్లు మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. తీవ్ర వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న గొల్లపల్లి నాగేశ్వరరావుకు అండగా నిలిచేందుకు వారు రూ. 5,000 నగదును సమకూర్చారు. మంగళవారం ఉదయం స్థానిక వివేకానంద పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దూసర్లపూడి రమణరాజు చేతుల మీదుగా ఈ ఆర్థిక సాయాన్ని బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా రమణరాజు మాట్లాడుతూ.. పరోపకార గుణం వల్ల సమాజంలో శాంతి, సమైక్యత వర్ధిల్లుతాయని, ఆటో డ్రైవర్లు చూపిన సేవాభావం ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెంకె సూరకాజు, వాసంశెట్టి వెంకట శ్రీధర్, శ్రీనివాసు, ని. హెచ్. మురళీకృష్ణ, పిక్కి రెడ్డి, కోడి రాఘవ, వాసంశెట్టి దుర్గాప్రసాద్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్వర్యంలో వృక్షారోపణ తో అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ

కాకినాడ,(జిఎస్ బి వార్త) : అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో ఈరోజు జగన్నాయక్‌పూర్‌లోని, ఎన్టీఆర్ నగర్ నార్త్ వింగ్, కాకినాడ జిల్లా, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) ప్రాంగణంలో వృక్షారోపణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు అలై . యాళ్ళ రత్నారావు నాయకత్వంలో ఖూఎజ ప్రాంగణంలో సుమారు 40 మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖూమీ (NHM) జి. లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై వృక్షారోపణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శారవణ్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆమె అభినందించారు. UPHC వైద్యాధికారి డాక్టర్ సాయి దీప్తి కోన మాట్లాడుతూ, ఖూఎజ ప్రాంగణంలో నాటిన మొక్కలను ఆరోగ్య కేంద్రం సిబ్బంది బాధ్యతగా సంరక్షిస్తారని తెలిపారు. ఇలాంటి పర్యావరణ కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. క్లబ్ వ్యవస్థాపకులు అలై . దిలీప్ కుమార్ సధనాని మాట్లాడుతూ, "వృక్షారోపణ అంటే కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాదు. వాటిని సంరక్షించి, పెద్ద చెట్లుగా పెంచే బాధ్యతను కూడా మనం తీసుకోవాలి. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజా సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాము" అని తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ ఉపాధ్యక్షులు అలై . యాదవిల్లి మురళీధర్, కార్యదర్శి అలై . దామిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి అలై. కె. శ్రీ లక్ష్మి తదితరులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఆరోగ్య కేంద్ర సిబ్బంది జి.వి.వి. సత్యనారాయణ, L.T.Ñ కె. దేవి, LGSÑ పి. ఇందిరా ప్రియదర్శిని, DEON స్టాఫ్ నర్స్ కె. రత్న; ఎన్. అరుణ మరియు ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథి జి. లక్ష్మి, DPMO (NHM) గారిని అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ తరపున శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి విచ్చేసి, వృక్షారోపణ కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు ఆమెకు క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా నాటిన 40 మొక్కలను సంరక్షించి పెంచేందుకు ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు క్లబ్ సభ్యులు కలిసి కృషి చేయాలని నిర్ణయించారు.

శరన్నవరాత్రి మహోత్సవాలకు జ్యోతుల నెహ్రూకు ఘన ఆహ్వానం

జగ్గంపేట - అక్టోబర్ 06:జి ఎస్ బి వార్త : జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలంలో శ్రీ వీరభద్రుని గద్దెలో వెలసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు ఈ నెల 11-10-2026 ఆదివారం నుండి 20-10-2026 మంగళవారం వరకు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మహోత్సవాలకు ప్రజా సహకారంతో శ్రీ వాసవి ఆర్యవైశ్య సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఆహ్వాన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి శరన్నవరాత్రి మహోత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండబాబు, తూర్పుగోదావరి జిల్లా ఆర్య సంఘం అధ్యక్షుడు బత్తుల సత్తిబాబు, గోకవరం అర్యసంఘం అధ్యక్షులు కంచర్ల ప్రకాష్, ఆర్య సంఘం పెద్దలు, గద్దెగుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వెంకన్న నిత్యాన్నప్రసాద వితరణకు విరాళాలు

ఆత్రేయపురం (జిఎస్బి వార్త) అక్టోబర్ 6 : రాజమండ్రి వాస్తవ్యులు శ్రీమతి లక్ష్మీ మరియు పెద్దింటి రంగాచార్యులు మరియు వారి కుటుంబ సభ్యులు 100116/- రూపాయలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు. కొత్తపేట వాస్తవ్యులు బండారు నాగేశ్వరరావు దంపతులు వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నకు వెండి పళ్లెం 460 గ్రాములు (సుమారు రూ. 100000/-రూపాయలు) సమర్పించినారు.

మరిడమ్మ సన్నిధిలో శాస్త్రోక్తంగా వరుణ జపం, యాగ పూజలు.

పెద్దాపురం, అక్టోబర్ 6, జి ఎస్ బి వార్త : పెద్దాపురం గ్రామ దేవత అయిన శ్రీ మరిడమ్మ అమ్మవారి సన్నిధిలో మంగళవారం వరుణ జపం వరుణ యాగం (హోమం) పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆలయ కార్య నిర్వహణ అధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కే విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఈ పూజలు నిర్వహించారు. పూర్ణాహుతి పూజల్లో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ముఖ్య అతిథులుగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారిని విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు బాగా కురిసి, పాడిపంటలు వృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రజల సంక్షేమం, శ్రేయస్సు, లోక కళ్యాణం జరగాలనే లక్ష్యంతో ఈ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రత్యేక ఏర్పాట్ల మధ్య ఆలయ వేద పండితులు అర్చకులు శాస్త్రోక్తంగా ఈ పూజలను నిర్వహించారు. లోక కళ్యాణ అర్థం చేపట్టే పూజలను బట్టి ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ రామ స్వామి లు దేవాదాయ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్లు తొలుత మరిడమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. పూజల అనంతరం భక్తులకు ఆలయ అధికారులు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. ఈ పూజల్లో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, జనసేన నాయకులు నెక్కంటి సాయి ప్రసాద్, పోలమర శెట్టి సత్తిబాబు, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ లో డీఆర్ఎం విస్తృత తనిఖీలు...

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశం

సామర్లకోట, అక్టోబర్ 6, జి ఎస్ బి వార్త : సామర్లకోట రైల్వే స్టేషన్ లో సోమవారం విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనాకియా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ప్రత్యేక రైలులో సామర్లకోటకు విచ్చేసిన డీఆర్ఎం ముందుగా ఎఫ్సిఐ గోడౌన్ల వద్ద రైలు దిగారు. అక్కడి నుండి రైల్వే గేటు వరకు కాలినడకన వెళ్తూ రైల్వే ట్రాక్ లు, డ్రైనేజీలు, వంతెనలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో విజయవాడ డివిజన్ నుండి వచ్చిన ఉన్నతాధికారులు సీనియర్ డీఓఎం, సీనియర్ డీసీఎం, సీనియర్ డీఈఎన్ నార్త్, సీనియర్ డీఈఈ టీఆర్డీ, సీనియర్ డీఈఈ ఎం, సీనియర్ డీఎస్టీఈ, ఏడీఈఎన్, ఏడీఎస్టీఈ, ఏడీఈఈ, ఎస్ఎంఆర్, టీఐ, హెచ్ఐ, సీసీఐ, ఎస్ఎస్ఈ పీవే, ఎస్ఎస్ఈ వర్క్స్, ఎస్ఎస్ఈ ఓహెచ్ఈ, ఎస్ఎస్ఈ సిగ్, ఎస్ఎస్ఈ టెలి, సీటీఐ, సీబీఎస్ఆర్, ఐపీఎఫ్, ఏఎస్ఐపీఎఫ్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గత సర్కార్ ఫోటోల పాస్ బుక్కులకు స్వస్తి!

రాజముద్రతో రైతన్నకే శాశ్వత హక్కు : జ్యోతుల

కాకినాడ జిల్లా, జగ్గంపేట - అక్టోబర్ 06: జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీ భూమి - మీ హక్కు రాజముద్ర పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మర్రిపాక655, బలభద్రపురం400, జె.కొత్తూరు శివారు టి.ఆర్. పేట 386 రైతులకు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత ప్రభుత్వం తమ ఫోటోలతో పాస్ పుస్తకాలు పంపిణీ చేసిందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత భూయజమాని ఫోటో, రాజముద్రతో కూడిన శాశ్వత పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. గతంలో తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో రైతులను ఇబ్బందులకు గురిచేసిన గొడ్డలి పార్టీ చేసిన అన్యాయం నుండి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నామని, రీ-సర్వే ద్వారా రైతుల భూములకు న్యాయం చేస్తున్నామని అన్నారు. ప్రతి రైతు తన ఇంటి వద్ద పశుపోషణ చేపట్టాలని, రసాయన ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, వాణిజ్య పంటలు వేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎస్ వి ఎస్ అప్పలరాజు, ఎమ్మార్వో జేవియర్ రమేష్, ఆర్ ఐ జి మంగపతి నాయుడు బాబు, గద్దె మారుతి, కాపువరపు ప్రకాశం, మాజీ సర్పంచ్ బండారు చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ

సీఈసీ రాజీనామా చేయాలి .. లేదా పార్లమెంట్ తొలగించాలి

దూసర్లపూడి రమణరాజు డిమాండ్

కాకినాడ కలెక్టరేట్ వద్ద 24 గంటల నిరాహార దీక్ష ?

కాకినాడ సిటీ అక్టోబర్ 6 జి ఎస్ బి వార్త : కేంద్ర ఎన్నికల సంఘం ఏకపక్ష వైఖరిని నిరసిస్తూ, పౌరుల ఓటు హక్కు పరిరక్షణే ధ్యేయంగా ప్రముఖ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు కాకినాడ జిల్లా కలెక్టరేట్ ఎదుట 24 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. 'కామన్ మ్యాన్' నిరసనగా చేపట్టిన ఈ దీక్ష అక్టోబర్ 5వ తేదీ ఉదయం 11:30 గంటలకు ప్రారంభమై, అక్టోబర్ 6వ తేదీ ఉదయం 11:30 గంటల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో దాదాపు 13 కోట్ల మంది పేద, వెనుకబడిన వర్గాల ఓట్లను అన్యాయంగా జాబితా నుంచి తొలగించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారిన ఈ చర్యకు నైతిక బాధ్యత వహిస్తూ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశ సార్వభౌమత్వాన్ని పరిరక్షించేందుకు పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు చొరవ తీసుకుని, రాజ్యాంగబద్ధంగా తొలగింపు తీర్మానం ప్రవేశపెట్టి ఆయనను పదవి నుంచి బహిష్కరించాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ, డిజిటల్ భద్రత తదితర అంశాలపై సహచర ఎన్నికల కమిషనర్లు గత 10 నెలల్లో కనీసం 14 సార్లు అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, వాటిని పట్టించుకోకుండా ప్రధాన కమిషనర్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం గర్హనీయమని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధ సంస్థ స్వతంత్రతను కాపాడేందుకు, సాధారణ పౌరుడి ఓటు హక్కును రక్షించేందుకు అన్ని రాజకీయ పక్షాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. అక్రమంగా తొలగించిన 13 కోట్ల ఓట్లను తక్షణమే పునరుద్ధరించాలని, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర సమాజం, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు.

పెద్దాపురం అభివృద్ధికి రూ. 21 కోట్లతో శంకుస్థాపనలు

పెద్దాపురం, అక్టోబర్ 6, జి ఎస్ బి వార్త : పెద్దాపురం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం తరపున అహర్నిశలు కృషి చేస్తున్నామని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లు అన్నారు. మంగళవారం పెద్దాపురం పట్టణంలోని రామారావు పేటలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ నిధులు రూ.21 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, పార్కుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చిన రాజప్ప, డిసి సిబి చైర్మన్ తుమ్మల బాబు శంకుస్థాపన చేశారు. పెద్దాపురం కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దాపురం ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. వారు మాట్లాడుతూ పట్టణంలో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పార్కుల అభివృద్ధి వంటి పనులతో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. పట్టణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పెద్దాపురం పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నా మన్నారు. పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, జనసేన నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నేక్కంటి సాయిప్రసాద్, పెద్దాపురం జనసేన పార్టీ అధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, మండల అధ్యక్షులు దాసు శివ బాబు, జనసేన నాయకులు వెంకటాచలం, కటారి శ్రీను, లక్ష్మణ్ దివాకర్, బెందులూరి స్వామి, వృద్ధి సురేంద్ర, చెన్నం వెంకన్న బాబు, పెదిరెడ్ల కొండలరావు, పన్నీర్ వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు తూతిక రాజు, అనివిల్లి శాస్త్రి, జిగిని రాజబాబు, వాసంశెట్టి గంగ, కట్ట రాజబాబు, చింత శ్రీను, అధికారులు పాల్గొన్నారు.

కరపలో పలు కుటుంబాలకు విశ్రాంత ఉద్యోగి ఆర్థిక 20వేలు సాయం

కరప (జిఎస్ బి వార్త) : కరప లో పలువురు కుటుంబాల పరిస్థితిని విశ్రాంత డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ వి. శ్రీనివాస్ స్పందించి రు.20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు వినతి తో కరప రామకాంచిరాజు నగర్ కి చెందిన భద్రాసి గంగరాజు మృతి చెందాగా వారికుటుంబానికి రు.10 , కరప అంబేద్కర్ నగర్ 1 కి చెందిన బీడీల అప్పారావు మృతి చెందగా వారి కుటుంబానికి 5 వేలు ఆర్థిక సహాయం,కరప మెరక వీధికి చెందిన పేపకాయల అబ్బులుకు ఆరోగ్య పరిస్థితి కి రు.5 వేలు ఆర్థిక సహాయం చేశారు .పలువురు కుటుంబాల పరిస్థితిని విశ్రాంత డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ వి. శ్రీనివాస్ స్పందించి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి, అండగా నిలిచినందుకు ఆ కుటుంబ సభ్యుల తరపున కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు వారి తరపున నగదు అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, కొండేపూడి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారమే కూటమి లక్ష్యం.

రాజముద్ర తో పట్టాల పంపిణీ.

మడకం బాపన్న దొర రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు

రంపచోడవరం అక్టోబర్ 6 జి ఎస్ బి వార్త : పోలవరం జిల్లా రంపచోడవరం మండలం ఊట్ల గ్రామ పంచాయతీ రామాలయం వద్ద రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి గారి సూచనల మేరకు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేస్తూ శాశ్వత పరిష్కారమే కూటమి లక్ష్యమని చంద్రన్న ముందుచూపు ఆలోచనలతో రైతులందరూ ఆనంద వ్యక్తం చేయడం చాలా సంతోషధాయకమని కూటమి ప్రభుత్వం ద్వారా సంక్షేమం అభివృద్ధి ముందుకు దూసుకెళ్తుందని ప్రపంచంలో ఆంధ్ర రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉండాలని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మడకం బాపన్న దొరగారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కారం సురేష్ బాబు రంపచోడవరం టిడిపి మాజీ మండల అధ్యక్షులు, ముర్రం లక్ష్మి మాజీ సర్పంచ్, సాగర చిన్నాలు దొర బూత్ ఇంచార్జ్, పంచాయతీ కార్యదర్శి,రెవిన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, రైతులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

APBIL/26/A4072.
గోదావరి భవిష్యత్ వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్
తెలుగు దినపత్రిక

మళ్లీ వచ్చిన పెద్దపులి. నేలకోట పరిసర ప్రాంతాల్లో మళ్లీ మొదలైన భయాందోళనలు

అడవి శాఖ అధికారులు హెచ్చరిక

గోకవరం అక్టోబర్ 6 జి ఎస్ బి వార్త : తూర్పు గోదావరి, ఏలూరు (పోలవరం ప్రాంతం), మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల సరిహద్దుల్లో, ముఖ్యంగా గండిపోసమ్మ అమ్మవారి ఆలయం, పోలవరం ప్రాజెక్ట్ సమీపంలోని నేలకోట ఆవ, రామవరం ఆవ, పెద్దకొండేపూడి, చీపురుపల్లి, నాగంపల్లి, పరిసర ప్రాంతాల్లో పులి సంచరిస్తుందని సమాచారం కావున గ్రామస్తులందరూ జాగ్రత్తగా ఉండాలని అధికారులు వెల్లడించారు

ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రం నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీపై ఎక్స్‌పోజర్ విజిట్

గోకవరం అక్టోబర్ 6 జి ఎస్ బి వార్త : గౌరవ కమిషనర్, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ వారి ఆదేశాలు, జిల్లా గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వారి సూచనలు మరియు గౌరవ జగ్గంపేట శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారి సూచనల మేరకు గోకవరం మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు చెందిన సిబ్బందికి ఘన వ్యర్థాల నిర్వహణ మరియు వర్మీ కంపోస్ట్ తయారీపై ఎక్స్‌పోజర్ విజిట్/శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గోకవరం SWPC షెడ్ వద్ద ది. 6.10.26 ఉదయం 10:30 గంటలకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు చెందిన పంచాయతీ అభివృద్ధి అధికారులు (గ్రామాలు) మరియు ఒక్కొక్క గ్రామ పంచాయతీ నుండి ఒక క్లాప్ మిత్ర/స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా SWPCలో ఘన వ్యర్థాల నిర్వహణ, తడి--పొడి వ్యర్థాలను వేరు చేయడం, వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేయడం, వర్మీ కంపోస్ట్ తయారీ విధానం, కంపోస్ట్ వినియోగం మరియు గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై ప్రాయోగిక అవగాహన మరియు శిక్షణ అందించారు. కార్యక్రమం డివిజనల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి పర్యవేక్షణలో నిర్వహించబడింది. స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్లు/క్లాప్ మిత్రలు విధి నిర్వహణ సమయంలో భద్రతా ప్రమాణాలను పాటిస్తూ రేడియం/ప్లాస్టిక్ జాకెట్లు ధరించాల్సిన ఆవశ్యకతను కూడా అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీలలో ఘన వ్యర్థాల సమర్థవంతమైన నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీ ద్వారా సేంద్రీయ వ్యర్థాలను వినియోగంలోకి తీసుకురావడం, స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణానికి ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు తెలిపారు.

బిక్కవోలు లక్ష్మీగణపతి ఆలయంలో వరుణయాగం

అనపర్తి అక్టోబర్ 6 (జి ఎస్ బి వార్త) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వరుణయాగం కార్యక్రమంలో భాగంగా అనపర్తి నియోజకవర్గం లోని బిక్కవోలు గ్రామంలో సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో వరుణయాగం జరిగింది. రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి , ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి , టిడిపి, బిజెపి, జనసేన నేతలు ఈ వరుణయోగం నిర్వహించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ప్రపంచంలో ఏర్పడిన ఎల్ నినో ప్రభావం వల్ల తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో వరుణ యాగం చేసి వరుణుని ప్రార్థించడం ద్వారా వరుణ కరుణ కోసం ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రపంచంలో ఏదైతే పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడన ఎల్నినో వల్ల తీవ్రమైన దుర్భిక్షమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. వర్షాలు గణనీయంగా తగ్గిపోయిన పరిస్థితిని మనం చూస్తా ఉన్నాం. దేవాదాయ శాఖ, ముఖ్యమంత్రి , ఉపముఖ్యమంత్రి ఆలోచనా విధానాన్ని పసికట్టిన వాతావరణం కూడా అనుకూలంగా మారే పరిస్థితి ఉంది. ఒక రెండు మూడు రోజుల క్రితమే వాతావరణ శాఖ ఒక అంచనా వేయడం జరిగింది. తొందరలోనే హిందూ మహాసముద్రంలో ఓషన్ డైపోల్ ఏర్పడి పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్నినో బ్రేక్ అవ్వబోతా ఉంది. తొందరలోనే వర్షాలు కూరుస్తాయని ఆశాభావాన్ని వాతావరణ శాఖ అంచనా వేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. ఎల్నినో బ్రేక్ కాకపోయినా నవంబర్, డిసెంబర్ నెలలో సాధారణ వర్షపాతం కన్నా ఒకింత వర్షపాతం అధికంగానే ఉంటుంది అనేది అంచనా వేశారు. నిజంగా వాతావరణ శాఖ అంచనాలు నిజమైతే ఇవాళ వరుణుడు కటాక్షించినట్టే. మరి దురదృష్టం కొలది దీన్ని కూడా రాజకీయం చేయాలనే చూసే రాజకీయ పార్టీలు సంయమనం పాటించాల్సిందిగా కోరుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ముఖ్యంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో పార్లమెంట్ సభ్యులు పురందరేశ్వరి మేము అందరూ పాల్గొని ఇక్కడ ప్రత్యేకమైన హోమం, యాగం నిర్వహించడం జరిగింది. అందరికీ మంచి కలగాలని ఎల్ నినో ప్రభావం నుంచి అందరూ బయట పడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి అదృశ్యం

అనపర్తి అక్టోబర్ 6 (జి ఎస్ బి వార్త) : అనపర్తి గ్రామానికి చెందిన సింగంశెట్టి రవికుమార్ (32) ఈనెల 1వ తేదీ నుండి కనిపించడం లేదని ఫిర్యాదు అందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం సింగంశెట్టి రవికుమార్ ఈ నెల 1వ తేదీ నుండి కనిపించకుండా పోయినట్లు ఆయన భార్య సింగంశెట్టి వరలక్ష్మి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల ఒకటో తేదీ ఉదయం సుమారు 9 గంటల సమయంలో పిల్లల విషయమై భార్యాభర్తల మధ్య చిన్నపాటి వివాదం జరిగింది. అనంతరం ఉదయం 10.00 గంటల సమయంలో పిల్లలకు పాఠశాలలో లంచ్ బాక్స్ ఇచ్చి వస్తానని చెప్పి ఇంట్లో నుండి బయలుదేరిన రవికుమార్, తిరిగి రాకపోవడంతో భార్య వరలక్ష్మి ఆయన మొబైల్ ఫోన్‌కు కాల్ చేశారు. అయితే అతడు తన ఫోన్, ద్విచక్ర వాహనాన్ని ఇంట్లోనే వదిలేసి వెళ్లినట్లు గుర్తించారు. పాఠశాల వద్ద విచారించగా, ఆయన నడుచుకుంటూ వచ్చి లంచ్ బాక్స్ ఇచ్చి వెళ్లినట్లు అక్కడి సిబ్బంది తెలిపారు. బంధువులు, పరిసర ప్రాంతాల్లో ఎంత గాలించినా ఆయన ఆచూకీ లభించకపోవడంతో, బాధితురాలు అనపర్తి పోలీసులను ఆశ్రయించి రాతపూర్వక ఫిర్యాదు అందించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రవికుమార్ ఆచూకీ తెలిసినవారు అనపర్తి పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

బాలల సమగ్ర అభివృద్ధిని ఆరోగ్య విద్యను అందించడమే అంగన్వాడీ కేంద్రాల లక్ష్యం- ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మి

కాకినాడ, (జిఎస్ బి వార్త) బాలల సమగ్ర అభివృద్ధిని సాధించడం, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం , ఆరోగ్య విద్యను అందించడమే అంగన్వాడీ కేంద్రాల లక్ష్యమని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీ పేర్కొన్నారు. రమణయ్యపేట కమ్యూనిటీ హాలులో కాకినాడ రూరల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీడీ లక్ష్మీ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజాసేవ సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఉత్సవం ద్వారా పోషణ, మాతృ సంరక్షణ, టీకాలు, సామాజిక సేవలకు సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమాలను గణాంకాల రూపంలో కాకుండా లబ్ధిదారుల నిజమైన అనుభవాల రూపంలో సమాజం ముందుకు తీసుకొస్తున్నామని లక్ష్మీ తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకురాలు సుంకర పావని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ప్రతిరోజు సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతతో పాటు పోషకాహార లోపాన్ని నివారించవచ్చని అన్నారు. సివిల్ సప్లైస్ డైరెక్టర్ తుమ్మల పద్మజ మాట్లాడుతూ చిన్నారుల మానసిక ,శారీరక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంత అవసరమని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సిడిపిఓ లక్ష్మీ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజాసేవ సందర్భంగా గత నెల 25 నుంచి అక్టోబర్ 7 వరకు అంగన్వాడి మహోత్సవ కార్యక్రమాలు జరుగనున్నాయని అన్నారు. ప్రతి కేంద్రంలో మూడు రోజులు పాటు ఈ ఉత్సవాలను జరపనున్నట్లు తెలిపారు. కాకినాడ రూరల్ ఎమ్మార్వో పోతురాజు, ఎంపీడీవో పి. సతీష్ ,నిమ్మకాయల వెంకటేశ్వరరావు, పి. పార్థసారథి తదితరులు అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను కొనియాడారు. మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మి, సిడిపిఓ లక్ష్మి, సూపర్వైజర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంగన్వాడీ కార్యకర్తలు. మహిళలు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య

పక్షపాతం లేకుండా దర్యాప్తు చేసి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి - ఏపీడబ్ల్యూజేఎఫ్ - బీఎన్ఎస్ 308 క్రింద కేసు నమోదు

కాకినాడ జిల్లా కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్

కాకినాడ, (జిఎస్ బి వార్త) : ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాలను వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించే చర్యలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు ఎండీ అధికారి, కాకినాడ జిల్లా కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్, ట్రెజరర్ పి. రామకృష్ణ అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ప్రజాశక్తి విలేకరి ఎస్. రమేష్‌పై విచక్షణారహితంగా దాడికి పాల్పడిన వారిని గుర్తించి, కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అయితే పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడుతున్న పోలీసులు సోమవారం రాత్రి బి.ఎన్.ఎస్ 308 (5)సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే దాడిలో గాయపడి ప్రత్తిపాడులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రమేష్‌ను మంగళవారం ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు, ప్రజాశక్తి సంస్థ సిబ్బంది పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, దాడికి దారితీసిన పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. జర్నలిస్టులు తమ వృత్తిలో భాగంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, సంబంధిత అంశాలపై వాస్తవాలను సేకరించడం చేస్తుంటారని, అందుకు ప్రతీకారంగా భౌతిక దాడులకు పాల్పడటం ఏ మాత్రం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. ప్రత్తిపాడు ప్రాంతంలో ప్రజా సమస్యలు, భూ వ్యవహారాలు తదితర అంశాలపై వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టును బెదిరించడం, దాడికి పాల్పడటం ఆందోళనకరమని నాయకులు అన్నారు. భూ ఆక్రమణలకు సంబంధించిన వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టులపై కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. ఇలాంటి ఘటనలను ఉపేక్షిస్తే ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టుల్లో భయాందోళనలు నెలకొనే ప్రమాదం ఉందన్నారు. జర్నలిస్టుపై జరిగిన దాడిపై పోలీసులు ఎలాంటి పక్షపాతం లేకుండా సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి, చట్టప్రకారం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల భద్రతకు పోలీసులు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాశక్తి సంస్థ మేనేజర్ డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ అవినీతి, అక్రమాలు, ప్రజా సమస్యలపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల బాధ్యత అన్నారు. ఈ క్రమంలో జర్నలిస్టులపై దాడులు చేయడం, బెదిరించడం వంటి చర్యలను సహించరాదన్నారు. రమేష్‌పై దాడికి పాల్పడిన వారిపై పోలీసులు తక్షణమే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు పోలీసు యంత్రాంగంపై ఉందని నాయకులు పేర్కొన్నారు. వార్తా సేకరణలో ఉన్న జర్నలిస్టుపై భౌతిక దాడి జరగడం కేవలం వ్యక్తిపై దాడిగా కాకుండా స్వేచ్ఛాయుతమైన పాత్రికేయ వృత్తిపై ప్రభావం చూపే అంశంగా పరిగణించాలని కోరారు. రమేష్‌ను పరామర్శించిన వారిలో ప్రజాశక్తి సిబ్బంది ఎన్. పావనమూర్తి, లాయర్ శ్రీను, అడపా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ధర్నాకి మద్దతు తెలిపిన ఏలూరు జిల్లా ఎన్జీవోస్

ఏలూరు స్థానిక సర్వ జన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మెడికల్ ఌ హెల్త్ డిపార్ట్మెంట్ లో అన్ని విభాగాల్లో కాంట్రాక్టు వ్యవస్థ లో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్,లాబ్ టెక్నీషియన్ లు చేస్తున్న వారికి 100% సాలరీ ఇవ్వాలని,హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని,ఏపీ ఎన్జీజిఓస్ అసోసియేషన్ పక్షాన ఏపీ జె ఏ సి పక్షాన మద్దతు తెలిపిన ఏలూరు జిల్లా జె ఏ సి ఛైర్మన్ మరియు జిల్లా ఏపీ ఎన్జీఓస్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్,కార్యదర్శి నెరుసు రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ ఎస్ హరనాథ్,ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంట్రాక్టు ఉద్యోగులను ఉద్దేశించి చోడగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు గా డి ఎస్ సి ద్వారా నియామకాలు పొంది కనీస వేతనాలు (బేసిక్ పే) ని మాత్రమే ఇస్తూ వారి శ్రమ కి తగ్గ వేతనాలు మినిమమ్ గా 100 శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని వారి న్యాయమైన డిమాండ్లను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ మీ వెనక ఏపీ జె ఏ సి ఛైర్మన్ కామ్రేడ్ అలపర్తి విద్యా సాగర్ వారి ఆధ్వర్యంలో ఒక బలమైన నాయకత్వం వున్నదని,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ.ఉపాధ్యాయ.పెన్షనర్లు డిమాండ్స్ తనదైన శైలిలోనాయకత్వ పటిమ తో ప్రభుత్వం వద్ద డిమాండ్స్ సాధించుకున్న సంగతి గుర్తు చేస్తూ ఏపీ ఎన్జీజిఓస్ అసోసియేషన్ సాగర్ నాయకత్వం తో మీ సమస్యలు పూర్తిగా పరిష్కరించబడతాయని శ్రీనివాస్ ధర్నా ని ఉద్దేశించి ప్రసంగించారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ ఎస్ హరనాథ్ మాట్లాడుతూ ఐక్య ఉద్యమం తో ముందుకు వెళ్ళాలని. ప్రభుత్వం నుంచి ఎటువంటి ఒత్తిడి వచ్చినా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు,నెరుసు రామారావు మాట్లాడుతూ మీరు చేసే ఈ పోరాటం ఆపడానికి వైద్యాధికారులు ప్రయత్నం చేస్తే ఏపీ ఎన్జీవో సంఘం దృష్టికి తీసుకొనిరావలని,మీరు చేసే నైపుణ్య మైన పనిని వేరే వ్యక్తులు చేస్తే రోగులు ఇబ్బంది పడతారని అటువంటి చర్యలు చేపట్టడటం వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈరోజు కొంతమంది సిబ్బంది అత్యవసర విధులు కి హాజరు అవుతున్నారని,రేపటి నుంచి ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని మెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల జె ఏ సి నాయకులు సులోచన.ఆనంద్ కలసి మా న్యాయమైన డిమాండ్స్ ప్రభుత్వ దృష్టికి రాష్ట్ర నాయకులు సాగర్ వారి ద్వారా న్యాయం జరిగే లా చూడాలని కోరారు.ధర్నా కి మద్దతు తెలిపిన ఏలూరు జిల్లా ఎన్జీవోస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు..

105 రకాల మందులు, 14 రకాల వైద్య పరీక్షలు అక్కడే ఉచితంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ముంగిట్లోనే మెరుగైన వైద్య సేవలు..

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

పెద్దాపురం, ప్రత్తిపాడు నియోజక వర్గాల్లో నూతనంగా నిర్మించిన 04ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్–గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ, వనమాడి కొండబాబు..

కాకినాడ,అక్టోబర్ 06:(జిఎస్ బి వార్త) : గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య మందిర్ – గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ముంగిట్లోనే నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందనున్నాయని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. గ్రామీణ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత చేరువ చేసే లక్ష్యం తో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ –గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను (విలేజ్ హెల్త్ క్లినిక్) రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నాడు కృష్ణా జిల్లా నుంచి గౌరవ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వర్చువల్ విధానంలో కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లాకు సంబంధించి నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న పెద్దాపురం నియోజకవర్గంలో కట్టమూరు,పవర... ప్రత్తిపాడు నియోజక వర్గంలో పెద్దనాపల్లి, పోతులూరు గ్రామాల్లో నూతన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ – గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన శిలాఫలకాలను జిల్లా కలెక్టర్,ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యలకు కూడా జిల్లా కేంద్ర ఆసుపత్రులకు వచ్చి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని,వారి ముంగిట్లోనే ఉచిత వైద్యం అందజేసేలా ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేస్తున్నామన్నారు. స్థానికంగా ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,గ్రామ ఆరోగ్య క్లినిక్లను సంప్రదిస్తే అక్కడే అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా వైద్యం అందిస్తారని తెలిపారు. దీనివల్ల ప్రయాణ ఖర్చులు ఆదా అవ్వడంతో పాటు రోజంతా ఉపాధి కోల్పోయే నష్టం తప్పుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.వ్యాధి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే మేలనే ముఖ్య ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా 259 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను వర్చువల్ గా ప్రారంభించారన్నారు. జిల్లాలో మొత్తం 410 ఆరోగ్య క్లినిక్స్ ఉండగా, వాటిలో సుమారు 177 నూతన భవనాలను త్వరలోనే డిసెంబర్ నాటికి పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన ఈ ఆరోగ్య కేంద్రాలలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉంటారని, దాదాపు 105 రకాల మందులు, 14 రకాల వైద్య పరీక్షలు అక్కడే ఉచితంగా లభిస్తాయని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ అద్భుతమైన సదుపాయాన్ని జిల్లాలోని ప్రతి పంచాయతీ ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకుని మెరుగైన వైద్య సేవలను పొందాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ.. ఆరోగ్య రంగంలో గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ విలేజ్ క్లినిక్స్ ఎంతగానో దోహదపడుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల సంయుక్త సౌజన్యంతో ఏర్పాటవుతున్న ఈ క్లినిక్స్ ద్వారా పల్లె ప్రజలు చిన్న చిన్న అనారోగ్య సమస్యలకూ నగరాల్లోని పెద్ద ఆసుపత్రులకు వెళ్లాల్సిన శ్రమ తప్పుతుందన్నారు. ఈ గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణీ సేవలు, చిన్న పిల్లల వైద్యం, కుటుంబ నియంత్రణ, నాన్–కమ్యూనికేబుల్ వ్యాధుల నిర్ధారణతో పాటు సుమారు 14 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందుబాటు లో ఉంటాయని ఆమె వెల్లడించారు. టెలిమెడిసిన్ సేవలు,ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు,యోగా సెషన్లు కూడా ఇక్కడ నిర్వహిస్తున్నందున, ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ.. నూతనంగా మంజూరైన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు) నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా మారుతాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి, మారుమూల ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం సమాంతరంగా సాగుతున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 177 ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు కాగా,అందులో ప్రత్తిపాడు నియోజకవర్గానికి అత్యధికంగా 29 కేంద్రాలు మంజూరు కాగా..ఇందులో రెండిటిని ప్రారంభించుకోవడం ఇక్కడి ప్రజల అదృష్టమని హర్షం వ్యక్తం చేశారు. ఒక్కో ఆరోగ్య కేంద్రానికి రూ.36 లక్షల చొప్పున వెచ్చించి, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అత్యుత్తమ మౌలిక వసతులతో వీటిని నిర్మించినట్లు ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లే ఇబ్బందులు తప్పించేందుకే ఈ ఆరోగ్య కేంద్రాలను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందన్నారు. ఈ కేంద్రాలలో ప్రతిరోజూ పన్నెండు రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయని, ప్రజలు సీజనల్ వ్యాధులు, జ్వరాల పట్ల ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కుటుంబం ఆరోగ్యంగా ఉంటేనే గ్రామం, తద్వారా సమాజం ఆరోగ్యవంతంగా మారుతుందని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో ఇన్చార్జి డీఎంహెచ్వో డా.ఎస్. చలమయ్య, డీఐవో డా.కెవీ. సుబ్బరాజు, ఎన్.హెచ్.ఎం సీపీఎం డా.జి. లక్ష్మి, ప్రోగ్రాం అధికారులు డా.వి.అరుణ, డా.ఐ. ప్రభాకర్, డా.ఎన్. ప్రశాంతి, పంచాయతీరాజ్ ఎస్ఈ రామకృష్ణారెడ్డి ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రత్నగిరిపై వైభవంగా ప్రారంభమైన "వరుణయాగం" ఋష్యశృంగ మహర్షికి ప్రత్యేక పూజలు

అన్నవరం,(జి ఎస్ బి వార్త), అక్టోబర్ – 6 : శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో రత్నగిరిపై మంగళవారం వరుణ జపాలు,యాగాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం,దేవాదాయ కమిషనర్ ఆదేశముల ప్రకారం ఆంధ్ర రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా అతివృష్టి,అనావృష్టి నివారణార్థం మంగళవారం వరుణయాగం,ఋష్యశృంగవుకి ప్రత్యేక పూజలకు దర్బారు మండపంలో అంకురార్పణ చేసారు.ఈసందర్బంగా దర్బారు మండపాన్ని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి, మొదట సత్యదేవునికి, అనంతరం ఋష్యశృంగ మహర్షి ప్రతిమకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను దేవస్థానం ప్రధానార్చకులు కోట సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండుటకు, లోకకళ్యాణార్థం వరుణ దేవుని అనుగ్రహం కొరకు ఈ వరుణయాగాలు,జపములు, పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధానార్చకులు తెలియజేసారు. మంగళవారం ఉదయం ఏడు గంటల నుండి దర్బారు మండపము నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రారంభించారు.కార్యక్రమానికి ముందుగా ఋష్యశృంగ మహర్షి ప్రతిమను పల్లకిలో ఆశీనులు గావించి, వేధమంత్రోచ్చరణ, మంగళ వాయిద్యాల నడుమ వైధిక కమిటీ, ఋత్విక బృందం, ఆలయ అధికారుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాకారం చుట్టూ ముమ్మార్లు ఊరేగించారు. అనంతరం దర్బారు మండపానికి తోడ్కొని వచ్చి గణపతి పూజలు, మండపారాధన,అగ్ని ప్రతిష్టాపనతో వరుణయాగం మహాక్రతువును ప్రారంబించి,వరుణ జపములు, వరుణ నామ పారాయణలు, విరాట్ పర్వమహా పారాయణ, ఋష్యశృంగ ఆవాహన తదితర వైదిక కార్యక్రములు నిర్వహించారు.వీటితో పాటుగా కొండ దిగువన పంపా సరోవరం నందు నలుగురు వేధపండితులు,ఋత్వికులు వివిధ ప్రత్యేక పూజలు,జపములు, మరియు పృధ్వి పూజలు,విరాటపర్వం మహాపారాయణ కార్యక్రమం, వేధమంత్రోచ్చరణతో గంగాదేవిని, వరుణదేవుణ్ణి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. వరుణయాగంలో దేవస్థానం ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు పాల్గొని, ఋష్యశృంగ మహర్షిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమానికి ఘనంగా పూర్ణాహుతి అనంతరం శాస్త్రోక్తంగా వరుణయాగ హోమం నిర్వహించి,తలపెట్టిన ఆశయం దిగ్విజయంగా పూర్తి కావాలని వరుణయాగంలో పవిత్ర ద్రవ్యాలు సమర్పించి, యాగక్రతువుకు మహా పూర్ణాహుతి గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ నల్లం సూర్యచక్రధరరావు, అధికారులు, ప్రధాన అర్చకులు, వేద పండితులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. తదనంతరం భక్తులకు తీర్థప్రసాదములు పంపిణీ చేసారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యములతో తులతూగాలని స్వామివారిని కొలిచి, వైధిక కమిటీ సభ్యులు ఆకాంక్షిస్తూ పూజలు సంపూర్ణం గావించారు.

APBIL/26/A4072.
వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్

శ్రీసత్య గణపతి వర్తకసంఘం ఆధ్వర్యంలో భారీ అన్నదానం

వేలాదిగా తరలి వచ్చిన జనం

అన్నవరం,(జి ఎస్ బి వార్త),అక్టోబర్ – 6 : అన్నవరం శ్రీసత్య గణపతి వర్తక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవస్థానం పాత టోల్ గేట్ వద్ద మంగళవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయకుని చవితి వేడుకలు పురస్కరించుకొని, దేవస్థానం మొదటి ఘాట్ రోడ్డు వద్ద కొలువుతీరిన వినాయకుని విగ్రహం వద్ద వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భారీ అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. అన్నవరంతో పాటు చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి వేలసంఖ్యలో జనం తరలివచ్చి అన్నప్రసాదం స్వీకరించారు. వర్తక సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. సభ్యులంతా సంయుక్తంగా వివిధ రుచికరమైన ప్రత్యేక ఆహారపదార్థాలు అన్నదాన కార్యక్రమంలో ఏర్పాటు చేసారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమం వద్ద ప్రత్యేక సౌకర్యాల కల్పనకు కృషిచేసారు. అత్యధిక సంఖ్యలో తరలివచ్చిన జనం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా సంఘ సభ్యులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎటువంటి అంతరాయం కలుగకుండా మహాఅన్నదాన కార్యక్రమం నిరాటంకంగా జరిగింది. వచ్చిన భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ‘సంఘ యువకులు కృషిచేసారు.

ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ శుభం నోఖ్వాల్

రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : రాజమహేంద్రవరం నూతన సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన 2023 బ్యాచ్ ఐఏఎస్ అధికారి శుభం నోఖ్వాల్ మంగళవారం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్‌ను ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. నరసింహ కిషోర్ శుభం నోఖ్వాల్‌కు అభినందనలు తెలిపారు. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్, రెవెన్యూ తదితర శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై ఇరువురు చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, శాంతిభద్రతల పరిరక్షణలో పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు.

గ్రామీణ ప్రజలకు చేరువలో ప్రాథమిక వైద్య సేవలు

ఎన్‌సీడీల నియంత్రణకు జీవనశైలి మార్పులు అవసరం

రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల భవనాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గుంటూరు నుండి మంగళవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఇందులో భాగంగా తూర్పు గోదావరి జిల్లాలో నిర్మించిన 6 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల భవనాలను జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం, బొమ్మూరులో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో వర్చువల్‌గా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, డి ఆర్వో ఎస్ భాస్కర్ రెడ్డి, డి ఎమ్ హెచ్ వో పి కోమలి, డి సి హెచ్ ఎస్ ఎమ్.పద్మ, ఎస్ ఈ పి ఆర్ కె బాలకృష్ణ లు కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే నివారణే ముఖ్యం: జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ప్రస్తుతం అంటువ్యాధుల కంటే అంటువ్యాధులు కాని వ్యాధులు (ఎన్‌సీడీలు) -- బీపీ, మధుమేహం, క్యాన్సర్ తదితరాలు పెరుగుతున్నాయని తెలిపారు. జీవనశైలిలో వచ్చిన మార్పులే వీటికి ప్రధాన కారణాలని పేర్కొన్నారు. గంటల తరబడి ఒకే చోట కూర్చోవడం వల్ల శారీరక కదలికలు తగ్గుతున్నాయని, సమావేశాలు, కార్యాలయ పనుల మధ్యలో విరామం తీసుకుని నడక, వ్యాయామం వంటి శారీరక కార్యకలాపాలు చేపట్టాలని సూచించారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే ప్రాథమిక ఆరోగ్య రక్షణలో కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. పిల్లల్లో రక్తహీనత తగ్గించడం, గర్భిణులకు తగిన పోషకాహారం అందేలా చూడటం, పాఠశాలలు, అంగన్‌వాడీ పరిసరాల్లో జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిక్కీలు, నువ్వుల ఉండలు వంటి పోషకాహారాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి ఇంటికీ ఆరోగ్య అవగాహన: గ్రామ స్థాయిలో ప్రతి కుటుంబ పరిస్థితిని తెలుసుకునే ఫ్రంట్‌లైన్ ఆరోగ్య సిబ్బంది ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం, వ్యాధుల నివారణపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు కీలక పాత్ర పోషించాలని ఆమె పేర్కొన్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు నివారణ ఆరోగ్యంపై అవగాహన పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్స్‌ను విస్తరించడం, ఎంఎల్‌హెచ్‌పీల సేవలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజల ఇళ్లకు చేరువగా ప్రాథమిక వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. వ్యాధుల నివారణలో యోగా, పారిశుధ్యం, సమతుల్య పోషకాహారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. “నివారణే మేలైన మార్గం” అనే భావనను ప్రజల్లో బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైద్య వృత్తి అత్యంత బాధ్యతతో కూడుకున్నదని, వైద్యులు, నర్సులు, ఇతర ఆరోగ్య సిబ్బంది సేవాభావంతో పనిచేయాలని కోరారు. ఆసుపత్రికి వచ్చే రోగులను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను ఓపికగా విని ధైర్యం కల్పించాలని సూచించారు. వైద్య సేవల్లో సహనం, మానవతా దృక్పథం ఎంతో ముఖ్యమన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో గతంతో పోలిస్తే మెరుగైన మందులు, వైద్య పరీక్షలు, నిపుణుల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల అధిక వైద్య ఖర్చులను భరించలేని పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగేలా సేవలు అందించాలని కోరారు. అవసరమైన చోట వైద్యులు, నర్సింగ్ సిబ్బంది కొరతను జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆసుపత్రుల మౌలిక వసతుల అభివృద్ధికి జూ=, దాతల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. కోమలి మాట్లాడుతూ సంజీవని కార్యక్రమం ద్వారా రోగులు ముందుగానే అపాయింట్‌మెంట్, అవసరమైన పరీక్షలు, స్పెషలిస్ట్ వైద్యుల సేవల సమయాన్ని బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులు ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం తగ్గుతుందని తెలిపారు. గర్భిణులు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఎన్‌సీడీల నియంత్రణకు జీవనశైలి మార్పులు, క్రమం తప్పకుండా శారీరక శ్రమ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. భాస్కర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. కోమలి, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఎం. పద్మ, పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ కె. బాలకృష్ణ, వైద్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్త ఫ్రాన్సిస్ హాల్జెన్‌ను వరించిన నోబెల్.. ఫిజిక్స్ విభాగంలో పురస్కారం

భౌతిక శాస్త్ర విభాగంలో ప్రముఖ శాస్త్రవేత్త ఫ్రాన్సిస్ హాల్జెన్‌కు నోబెల్ బహుమతి దక్కింది. ఐస్‌క్యూబ్ న్యూట్రినో అబ్జర్వేటరీపై కృషి చేసినందుకు, అత్యంత శక్తిమంతమైన ఖగోళ న్యూట్రినోలను గుర్తించినందుకు ఆయనకు ఈ పురస్కారం లభించింది. ఈ విషయాన్ని మంగళవారం స్టాక్‌హోమ్‌లోని రాయల్ స్వీడిష్ అకాడమీ ప్రకటించింది. బెల్జియంకు చెందిన ఫ్రాన్సిస్ హాల్జెన్ (82) అమెరికాలోని మాడిసన్‌లో ఉన్న విస్కాన్సిన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. 1880లో ఆయన ఖగోళ న్యూట్రినోలపై పరిశోధనలు చేశారు. ‘ఫ్రాన్సిస్ నేతృత్వంలోని పరిశోధకుల బృందం ప్రపంచానికి ఖగోళశాస్త్రంలో ఒక కొత్త ఆవిష్కరణను అందించింది’ అని నోబెల్ కమిటీ సభ్యుడు మార్క్ పియర్స్ కొనియాడారు. కాగా ఈ ఏడాది నోబెల్ గ్రహీతకు ప్రైజ్‌మనీ కింద 1.2 మిలియన్ డాలర్లు (దాదాపుగా పదకొండున్నర కోట్ల రూపాయలు) అందిచనున్నారు.

రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్‌గా శుభం నోఖ్వాల్ బాధ్యతల స్వీకరణ

కలెక్టర్ కీర్తి చేకూరిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సబ్ కలెక్టర్

రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : రాజమహేంద్రవరం నూతన సబ్ కలెక్టర్‌గా 2023 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి శుభం నోఖ్వాల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం బొమ్మూరులోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి నూతన సబ్ కలెక్టర్‌కు అభినందనలు తెలియజేసి, సబ్ డివిజన్ పరిధిలో ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ ను మర్యాదపురం కలిసి బొకె ను అందజేశారు. ఎస్పీ కార్యాలయం లో ఎస్పీ డి నరసింహ కిశోర్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. జాయింట్ కలెక్టర్, ఎస్పీ ఈ సందర్భంగా అభినందనలు తెలియ చేయడం జరిగింది. రీ–సర్వే, 22–ఏ భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి – శుభం నొక్వల్ ఈ సందర్భంగా నూతన సబ్ కలెక్టర్ శుభం నోఖ్వాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తానన్నారు. ప్రధానంగా రీ–సర్వే పనులు, 22–ఏ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం, ప్రజల భూ సమస్యలపై సత్వర స్పందనతో పాటు రాబోయే గోదావరి పుష్కరాల సన్నాహక పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు పారదర్శకమైన, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా.. చింతూరు ఐటీడీఏ పీవోగా సేవలు శుభం నోఖ్వాల్ గతంలో రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. అభినందనలు తెలిపిన అధికారులు, సిబ్బంది నూతన సబ్ కలెక్టర్ శుభం నోఖ్వాల్‌ను డీఆర్వో ఎస్. భాస్కర్ రెడ్డి, ఆర్డీవో ఆర్ శివ రాముడు, సీపీవో ఎల్. అప్పలకొండ, డీపీఆర్వో ఎం.ఎల్. ఆచార్యులు, కలెక్టరేట్, సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు కలిసి అభినందనలు తెలిపారు. శుభం నోఖ్వాల్ బయోడేటా శుభం నోఖ్వాల్ 12 జనవరి 2000న జన్మించారు. రాజస్థాన్‌లోని గంగానగర్ జిల్లా చక్ 56 ఎల్ఎన్‌పీ గ్రామానికి చెందినవారు. ఢిల్లీలోని ఢిల్లీ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న హన్స్‌రాజ్ కళాశాలలో తత్వశాస్త్రంలో బీఏ పూర్తి చేశారు. 2022 సివిల్ సర్వీసెస్ పరీక్షలో తొలి ప్రయత్నంలోనే 321వ ర్యాంకు సాధించి, 23 ఏళ్ల వయసులో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. 2023 బ్యాచ్‌కు చెందిన ఆయనకు ఆంధ్రప్రదేశ్ కేడర్ కేటాయించారు. యూపీఎస్సీ మెయిన్స్‌లో 795 మార్కులు, ఇంటర్వ్యూలో 173 మార్కులు, మొత్తం 968 మార్కులు సాధించారు. తండ్రి ఇంద్రజ్ నోఖ్వాల్ రైల్వేలో సీటీఐగా, తల్లి శకుంతల వర్మ ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఆయన సోదరి స్వాతి నోఖ్వాల్ 2016 బ్యాచ్ ఐఏఎస్ అధికారి, బావ కులదీప్ కూడా ఐ ఏ ఎస్ అధికారీ.

రైతు సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 6న ఛలో విజయవాడ

ఐ . పోలవరం, అక్టోబర్ 6 (జీఎస్‌బీ వార్త,): రైతుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 6న నిర్వహించనున్న ఛలో విజయవాడ కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని భారతీయ కిసాన్ సంఘ్ కోనసీమ శాఖ పిలుపునిచ్చింది. పగలు, రాత్రి, ఎండ, వానను లెక్కచేయకుండా ప్రజలకు అన్నం పండించే రైతుల సమస్యలపై ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించాల్సిన అవసరం ఉందని సంఘం పేర్కొంది. రైతులకు తగినంత ఎరువుల సరఫరా చేయాలని, ధాన్యానికి లాభసాటి ధర కల్పించాలని సంఘం డిమాండ్ చేసింది. ఉద్యాన పంటలకు ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేయాలని, పగటిపూట నాణ్యమైన విద్యుత్‌ను 9 గంటలు అందించాలని కోరింది. పశుపోషణను ప్రోత్సహించేందుకు పశువుల దాణా ఖర్చులకు ఆర్థిక సహాయం అందించాలని, తెలంగాణ తరహాలో రైతులకు ఎకరాకు పంట సాయం అందించాలని, వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు జీరో వడ్డీ రుణాలు అందించాలని డిమాండ్ చేసింది. ఆరవ తరగతి నుంచే స్కిల్ విద్యలో వ్యవసాయం, పశుపోషణను చేర్చాలని, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని కోరింది. ఎల్‌నినో, అధిక వర్షాలు, పంటలు కుళ్లిపోవడం, గోదాముల కొరత వంటి కారణాలతో పంట నష్టపోయినప్పుడు రైతును బాధ్యుడిని చేయడం సరికాదని సంఘం పేర్కొంది. పంట నష్టంపై సర్వే నంబర్ల ఆధారంగా పరిహారం అందించాలని, తగినన్ని నాట్లు, కోత యంత్రాలను సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేసింది. ఉద్యోగులకు వివిధ సందర్భాల్లో ప్రభుత్వాలు సౌకర్యాలు కల్పిస్తున్నట్లే రైతుల సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, ఉత్పత్తి వ్యయానికి తగిన రక్షణ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపరిహారం వంటి అంశాలపై ప్రభుత్వాలు స్పష్టమైన చర్యలు తీసుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ కోనసీమ శాఖ కోరింది. రైతుల డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఛలో విజయవాడ కార్యక్రమానికి రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ జిల్లా ఉపాఅధ్యక్షులు వేగిరాజు సూర్య నారాయణ రాజు కిసాన్ సంఘ సభ్యులు రాచకొండ మాణిక్యలారావు సాగిరాజు బాపిరాజు దాట్ల నరసింహ రాజు పొత్తూరి వెంకటేశ్వర రాజు పెమ్మిరెడ్డి రమేష్ రాయపురెడ్డి చిట్టిబాబు దంగుడు బియ్యం మోహన్ పలువురు కిసాన్ సంఘ సభ్యులు కలసి ఐ పోలవరం మండలం నుంచి చలో విజయావాడా బయలుదేరారు

రత్నగిరిపై ఘనంగా ముగిసిన వరుణయాగం

ఋష్యశృంగవుని ప్రతిమ పంపాలో నిమజ్జనం

అన్నవరం, (జి ఎస్ బి వార్త),అక్టోబర్ – 6 : రాష్ట్ర రైతాంగం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి ఆలయములో చేపట్టిన వరుణయాగం పూర్ణాహుతితో ఘనంగా ముగిసింది. వర్షాలకు అధిపతి అయిన ఋష్యశృంగ మహర్షి ప్రతిమతో సత్యదేవుని ఆలయ ప్రాకారం చుట్టూ భక్తిశ్రద్ధలతో ముమ్మార్లు ప్రదక్షిణ చేశారు. అనంతరం వేద మంత్రోచ్చారణలు, మంగళధ్వనుల నడుమ ఋష్యశృంగ మహర్షి ప్రతిమను పల్లకీలో కొండపై నుండి ఘాట్ రోడ్డు మీదుగా పంపా సరోవరానికి అర్చకస్వాములు తోడ్కొని వచ్చి, రాష్ట్రం అన్ని విధాలుగా సుభిక్షంగా ఉండాలని అర్చకస్వాములు యావన్మందీ గంగాదేవిని ప్రార్థిస్తూ పంపాలో నిమజ్జనం గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకులు, వేద పండితులు మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

టిడ్కో ప్రజలకు వీధిలైట్లు, తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేయాలి

సామర్లకోట, అక్టోబర్ 6, జి ఎస్ బి వార్త : సామర్లకోట శివారులోని టిడ్కో అపార్ట్మెంట్లకు వెళ్లే మార్గంలో, అలాగే కోదండరామపురం వెళ్లే రహదారిలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, జలజీవన్ మిషన్ కింద ఫిల్టర్ వాటర్ సరఫరాకు ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వైసీపీ నాయకులు మున్సిపల్ గ్రీవెన్స్‌లో కమిషనర్ ఎం కనకరావు కు వినతిపత్రం అందజేశారు. సోమవారం వైసీపీ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు మన్యం చంద్రరావు, నేతల హరిబాబు, కరణం రాజ్‌కుమార్ ఈ వినతిపత్రాన్ని సమర్పించారు. టిడ్కో అపార్ట్మెంట్ల పరిసర ప్రాంతాల్లో తాగునీరు, వీధిలైట్ల సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. అపార్ట్మెంట్ల వద్ద పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు సెప్టిక్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ, వీధిలైట్ల నిర్వహణ ప్రస్తుతం ప్రభుత్వం కాంట్రాక్ట్ పద్ధతిలో చేపడుతోందని తెలిపారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లో వీధిలైట్ల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు అవసరమని కమిషనర్ వివరించారు. దీనిపై మన్యం చంద్రరావు స్పందిస్తూ, పట్టణ శివారులో మొక్కలు నాటేందుకు అనుమతులు ఉంటే, ప్రజల అవసరాల కోసం వీధిలైట్లు ఏర్పాటు చేయడానికి ఎందుకు అనుమతులు అవసరమని ప్రశ్నించారు. దీనికి కమిషనర్ స్పందిస్తూ గ్రీన్ ఎనర్జీకి సంబంధించిన కార్యక్రమాల్లో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని, దీనిపై ఏమైనా సందేహాలు ఉంటే జాయింట్ కలెక్టర్ (జేసీ)ను సంప్రదించాలని సూచించారు. ఈ క్రమంలో కమిషనర్, చంద్రరావు మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. జేసీని అడగాల్సి వస్తే ప్రజల సమస్యలను మున్సిపల్ అధికారుల దృష్టికి ఎందుకు తీసుకురావాలని చంద్రరావు ప్రశ్నించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, తన పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, పరిధికి మించిన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

గుడిలో లేని కులం బడిలో ఎందుకు?

కరప (జిఎస్ బి వార్త) ప్రభుత్వ దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే దేవాలయాలలో భక్తులకు లేని కులం, ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాలల్లో విద్యార్థులకు ఎందుకు కులం అని రాష్ట్రీయ హిందూ చైతన్య సదస్సు అధ్యక్షుడు,సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రఘు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కరప మండలం నడకుదురు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తరాలు మారుతున్నాయి, చేతి వృత్తులు పోతున్నాయి ఇంకా ఈ కులాల గుర్తుంపు ఎందుకని ప్రశ్నించారు. గ్రామాలలో ఎడ్రాస్ మార్పులు జరగాలని కులం గుర్తుంపుతో ఏ ప్రాంతం ఉండకూడదన్నారు. రిజర్వేషన్లుకు సంబంధించి(జుఔ) ఆర్థికంగా వెనుకబడి ప్రతిభ ఉన్న వారికి మాత్రమే అన్ని రంగాలలో అవకాశం కల్పించాలని కోరారు కులాలును కేవలం వ్యక్తిగతంగా పరిగణించి వాటికి ప్రభుత్వాలు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఖండ కన్వీనర్ ముమ్మిడి శ్యామ్ సుందర్ రావు,కాలకురస వెంకట రమణ, ముమ్మిడి వీరలక్ష్మి,నక్కా రమ్య తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ

పాఠశాల విద్య,సమగ్ర శిక్ష అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

కాకినాడ,అక్టోబర్ 6:(జిఎస్ బి వార్త) : జిల్లాలో పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత శాతాన్ని మరింత పెంచేందుకు పాఠశాల విద్య, సమగ్ర శిక్షకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర కార్యాచరణ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి నుండి పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామల రావు జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్.. విద్యా శాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు. పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, విద్యార్థుల హాజరు శాతం పెంపు,బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించడం తదితర అంశాలపై సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో పాఠశాల విద్యాశాఖ,సమగ్ర శిక్ష అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపునకు ప్రత్యేక కార్యాచరణతో మెరుగుపరచడంతో పాటు, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బడి బయట పిల్లలు ఎవరూ ఉండకుండా సమగ్ర సర్వే నిర్వహించి,అర్హులైన ప్రతి బాలబాలికలను పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ఉన్న లోటుపాట్లను గుర్తించి, ప్రాధాన్యతా క్రమంలో వాటిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ ను పకడ్బందీగా చేపట్టి, విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన వసతులుకల్పించాలన్నారు. విద్యా రంగానికి సంబంధించిన వివిధ అంశాల్లో ప్రజలు, విద్యార్థులు,తల్లిదండ్రుల సంతృప్తి స్థాయిని పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచిం చారు. పీఎం జన్మన్ కార్యక్రమంలో భాగంగా ఆర్టిజన్ కేంద్రాల నిర్వహణ, శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాల గుర్తింపు, వాటి తొలగింపు ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. అక్షరాంధ్ర కార్యక్రమం పురోగతిని నిరం తరం పర్యవేక్షించి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో విద్యార్థులకు ఆధునిక, అనుభవాధారిత విద్య అందించేలా ప్రయోగ శాలలను అభివృద్ధి చేయా లన్నారు. పాఠశాల అవసరాలు,విద్యార్థుల సంఖ్యకు అనుగు ణంగా సైన్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్, స్టెమ్ (ర్వఎ) తదితర ల్యాబ్‌లకు అవసర మైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ల్యాబ్‌ల నిర్మాణం లేదా అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో,నిర్ణీత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో ఉన్న పురోగతిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతం చేయాలన్నారు విద్యార్థుల ప్రయోగాత్మక అభ్యసనానికి సమర్థవంతంగా వినియోగించేలా చూడాల న్నారు. పీఎం శ్రీ పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా అభివృద్ధి చేయడం, నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపు ణ్యాలను పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ద్వారా యువత కు కంపెనీలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించి, వారికి ఆయా కంపెనీల సమన్వయంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ కార్యక్రమం పురోగతిని కూడా సమీక్షిస్తూ, అర్హులైన యువతకు ఈ అవకాశాలు అందేలా విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాల విద్య,సమగ్ర శిక్షకు సంబంధించిన ప్రతి అంశంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత కాలవ్యవధిలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్,సమగ్ర శిక్ష ఏపీసి వి వి వి సత్యనారాయ ణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జ్యోతుల రాంబాబు,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఎస్. గోపికృష్ణ,జిల్లా ఉపాధి కల్పనా అధికారి జి శ్రీనివాస రావు తది తరులు పాల్గొన్నారు.

జగ్గంపేటలో రూ. 25 లక్షలతో మినీ రైతు బజార్ కు శంకుస్థాపన

- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం

కాకినాడ జిల్లా, జగ్గంపేట – అక్టోబర్ 06: పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా జగ్గంపేటలో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న మినీ రైతు బజార్ శంకుస్థాపన మహోత్సవం ఘనంగా జరిగింది. జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడపా భరత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ డైరెక్టర్ భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు ఎంతో అండగా గతంలో రైతు బజార్లను తీసుకువచ్చారని, పట్టణాలకే పరిమితమైన రైతు బజార్లను ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించడం జరిగిందని అన్నారు. జగ్గంపేటలో రూ. 25 లక్షల వ్యయంతో 20 షాపులతో మినీ రైతు బజార్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, దీని ద్వారా రైతులు దళారులు లేకుండా నేరుగా తమ ఉత్పత్తులను అమ్ముకోవచ్చని తెలిపారు. ఈ రైతు బజార్ ద్వారా జగ్గంపేటలోని 24 వేల మంది ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కలిపి 40 వేల మందికి ప్రతిరోజూ తాజా, శుభ్రమైన కూరగాయలు లభిస్తాయని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోదిరెడ్డి శ్రీనివాస్, పాంద్రంగి రాంబాబు, గెద్దాడ.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో అవకాశం ఉంది

ఢిల్లీ, బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం సుప్రీంకోర్టులో అవకాశం ఉంది కాబట్టే కోర్టుకు వచ్చామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై న్యాయ నిపుణులతో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రులు అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు, పార్థసారథి చర్చలు జరిపారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్లు షెడ్యూల్ 9లో చేర్చే అంశంపై అనేక రాష్ట్రాలు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. సమస్యను జటిలం చేసుకోకుండా పరిష్కారం కోసం చూస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు. బీసీల పట్ల వైసీపీకి ఎందుకంత కక్ష అంటూ మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని తాము ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.

సినీ కబుర్లు

అనుపమ క్యూట్ స్మైల్.. ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తున్న లుక్!

టాలీవుడ్ క్యూట్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్న ట్రెడిషనల్ ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. పచ్చని ప్రకృతి నడుమ, తనదైన చిరునవ్వుతో ఆమె దిగిన పిక్స్ నెటిజన్లను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. వైబ్రెంట్ గ్రీన్ సిల్క్ శారీలో అచ్చం పక్కింటి అమ్మాయిలా కనిపిస్తూ, కుర్రకారు హృదయాలను కొల్లగొడుతున్న ఈ అందమైన ఫోటోషూట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. గ్రీన్ సిల్క్ శారీ అండ్ ఎమరాల్డ్ టోన్స్ : తాజా ఫోటోషూట్ కోసం అనుపమ పరమేశ్వరన్ అద్భుతమైన ఎమరాల్డ్ గ్రీన్ చీరను ఎంచుకుంది. డ్యూయల్-టోన్ టెక్స్చర్‌తో పాటు చీర అంతటా సన్నని గోల్డెన్ హారిజాంటల్ స్ట్రిప్స్, అంచుల వెంబడి వెడల్పాటి గోల్డ్ బార్డర్ ఉన్న ఈ చీర ఆమెకు రాయల్ లుక్‌ను తెచ్చిపెట్టింది. ఇక దీనికి మ్యాచింగ్‌గా క్లోజ్-నెక్, ఎల్బో-లెంత్ బ్లౌజ్ ధరించి ఎంతో పద్ధతిగా, కనిపించింది. ట్రెడిషనల్ జ్యువెలరీ అండ్ నేచురల్ మేకప్ : ఈ సాంప్రదాయ లుక్‌ను మరింత హైలైట్ చేయడానికి అనుపమ సున్నితమైన గోల్డ్ చోకర్ నెక్లెస్, చేతి నిండా పచ్చని గాజులు, గోల్డెన్ బ్యాంగిల్స్ ధరించింది. నుదుట చిన్న బొట్టు, ముఖంపై పడే రింగుల జుట్టు (సాఫ్ట్ కర్ల్స్), ఎలాంటి హంగుబాట్లు లేని నాచురల్ మేకప్ ఆమె అందాన్ని రెట్టింపు చేశాయి. “మగలే” మూమెంట్‌ను తలపించేలా ఆమె ఇచ్చిన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఇక ‘అ ఆ’ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన అనుపమ, ‘ఉన్నది ఒకటే జిందగీ’, ‘కార్తికేయ 2’, అలాగే బ్లాక్‌బస్టర్ ‘టిల్లు స్క్వేర్’ చిత్రాలతో తన సత్తా చాటింది. కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా తమిళ, కన్నడ పరిశ్రమల్లోనూ వైవిధ్యమైన పాత్రలు చేస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. చేతిలో క్రేజీ ప్రాజెక్టులు: ప్రస్తుతం అనుపమ కెరీర్ ఫుల్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ఇటీవలే ‘డ్రాగన్’, ‘పరధ’, ‘బైసన్ కాలమదన్’, ‘కిష్కింధపురి’ , ‘లాక్‌డౌన్’, ‘మరీచిక’ వంటి చిత్రాలతో అలరించిన ఆమె, త్వరలో ‘క్రేజీ కల్యాణం’, ‘భోగి’ వంటి క్రేజీ ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక తన సహజమైన నటన, క్యూట్ స్మైల్‌తో కోట్లాది మంది హృదయాలను గెలుచుకుంటున్న అనుపమ పరమేశ్వరన్, రాబోయే రోజుల్లో వెండితెరపై మరిన్ని ఘన విజయాలు సాధించాలని అభిమానులు మనసారా కోరుకుంటున్నారు.

పవన్ కళ్యాణ్ వద్దకి చుట్టమల్లె సాంగ్ వివాదం...!

ఎన్టీఆర్, జాన్వీ కపూర్ జంటగా నటించిన దేవర సినిమాలోని చుట్టమల్లె సాంగ్ ని సోషల్ మీడియాలో కొందరు ఏఐ టెక్నాలజీ ఉపయోగించి డీప్ ఫేక్ వీడియోని రూపొందించిన విషయం తెలిసిందే. ఆ వీడియో తీవ్ర దుమారాన్ని రేపింది. చాలా తక్కువ సమయంలోనే ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. అయితే అంతే స్పీడ్‌గా ఇండస్ట్రీకి చెందిన వారు స్పందించడంతో సోషల్ మీడియాలో ఆ వీడియోను కనిపించకుండా చేశారు. ఇండస్ట్రీ మొత్తం ఆ డీప్ ఫేక్ వీడియోకి వ్యతిరేకంగా తమ గళం వినిపించారు. ఎన్టీఆర్ డీప్ ఫేక్ వీడియోపై తీవ్రంగా స్పందిస్తూ దాని వెనుక ఉన్న ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోబోతున్నట్లుగా పేర్కొన్నాడు. ఆ వీడియో చేసిన వారిని కచ్చితంగా పట్టుకుని, కఠిన శిక్ష పడే వరకు ఊరుకునేది లేదని సుదీర్ఘ పోస్ట్‌లో ఎన్టీఆర్ పోస్ట్ చేయడం తెలిసిందే. −చాశ్రీంశీ =ఘుం − అనుపమ క్యూట్ స్మైల్.. ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తున్న లుక్! పవన్ కళ్యాణ్ వద్దకు... ఇప్పటికే ఆ వీడియో ఎక్కడి నుంచి వచ్చింది అనే విషయమై ఎంక్వయిరీ నడుస్తోంది. తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. చిరంజీవితో పాటు టాలీవుడ్ కి చెందిన ప్రముఖులు సైతం ఈ విషయమై సీరియస్ గా స్పందించారు. సెలబ్రెటీలను ఇలా ఏఐ టెక్నాలజీ ఉపయోగించి డీప్ ఫేక్ వీడియోలు క్రియేట్ చేసి వారి యొక్క గౌరవానికి భంగం కలిగించే ఏ ఒక్కరిని క్షమించి వదిలేసేది లేదని ఇండస్ట్రీ ప్రముఖులు స్పందిస్తున్నారు. ప్రముఖ నిర్మాత నాగ వంశీ స్పందిస్తూ డీప్ ఫేక్ వీడియోలపై కచ్చితంగా సీరియస్ యాక్షన్ తీసుకోవాల్సిందే అని డిమాండ్ చేశారు, అంతే కాకుండా ఈ విషయాన్ని ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి వద్దకు తీసుకెళ్లబోతున్నట్లుగా కూడా ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ గారి ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయమై సీరియస్ గా స్పందించి చర్యలు తీసుకునే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నట్లు చెప్పుకొచ్చాడు. ఇప్పటికే పవన్ కళ్యాణ్ ఈ విషయమై సీరియస్ గా ఉన్నట్లుగా తెలుస్తోంది. గతంలోనూ ఆయనకు సంబంధించిన కొన్ని డీప్ ఫేక్ ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వచ్చాయి. అందుకే పవన్ ఇండస్ట్రీకి చెందిన సెలబ్రిటీల భద్రత విషయమై కచ్చితంగా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకునే అవకాశం ఉందని, ముందు ముందు ఇలాంటివి జరగకుండా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఇండస్ట్రీవర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే సోషల్ మీడియాలో ఫేక్ వీడియోలను షేర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటుంది. అయితే మరింత కఠినంగా సోషల్ మీడియాలో ఇలాంటి డీప్ ఫేక్ వీడియోలు షేర్ చేసే వాళ్లపై వ్యవహరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది పవన్ కళ్యాణ్ ఈ విషయంపై ఎలా స్పందిస్తారు అనేది చూడాలి. రేవంత్ రెడ్డి సీరియస్ యాక్షన్... టాలీవుడ్ కి చెందిన ప్రముఖులు ఎన్టీఆర్, జాన్వీ కపూర్‌కి మద్దతుగా నిలిచిన విషయం తెల్సిందే. ఎన్టీఆర్ ఫ్యాన్స్ పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో యాక్టివ్‌గా పని చేసి, ఆ వీడియో లింక్ లు లేకుండా చూశారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ తో పాటు అందరు హీరోల ఫ్యాన్స్ ఆ వీడియోను రిపోర్ట్ చేయడం ద్వారా చాలా ఈజీగానే సోషల్ మీడియాలో లేకుండా చేయగలిగారు. అతి త్వరలోనే ఆ వీడియోను క్రియేట్ చేసిన వారిని సైతం పోలీసులు అదుపులోకి తీసుకుంటారనే నమ్మకంను ఎన్టీఆర్ ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడుతో పాటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం ఈ విషయమై సీరియస్‌గా వ్యవహరించాలని ఇండస్ట్రీ వర్గాల వారు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా ఈ కేసు విచారణ విషయమై సహకారం అందే అవకాశాలు ఉన్నాయని సమాచారం అందుతోంది.

గరివిడి లక్ష్మి బుర్రకథ.. షకలక శంకర్

ప్రముఖ ఉత్తరాంధ్ర జానపద కళాకారిణి గరివిడి లక్ష్మి జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్ -గరివిడి లక్ష్మి- ట్రైలర్ లాంచ్ వేడుక హైదరాబాద్ లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కమెడియన్ షకలక శంకర్ వేదికపై ప్రదర్శించిన బుర్రకథ అందరినీ మంత్రముగ్ధులను చేసింది. అచ్చమైన శ్రీకాకుళం యాస, భాషతో పాటు బుర్రకథ ఆర్టిస్ట్ వేషధారణలో ఆయన స్టేజీపై చేసిన సందడి ప్రేక్షకులను నాటి కళా వైభవానికి తీసుకువెళ్లింది. ఆయన కామెడీ టైమింగ్, సంభాషణలు చెప్పే శైలి ఆ వేడుకను రసవత్తరంగా మార్చడమే కాక.. ఎంతో కాలంగా వెలుగు చూడని జానపద కళాకారుల వెతలను మరోసారి అందరి కళ్ళ ముందుంచాయి. ఆస్కార్ వేదికపై తమిళ్... ‘రాకా’తో సాధ్యమా? అయితే ఒకప్పుడు ఎంతో కళాత్మకంగా వర్ధిల్లిన బుర్రకథ వంటి కళలు అంతమవడానికి ప్రభుత్వాల ప్రోత్సాహం కరవవ్వడం ప్రధాన కారణమనే చర్చ మరోసారి తెరపైకి వచ్చింది. కళాకారులను ఆదుకోవడానికి, వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ప్రభుత్వాలు పింఛన్లు అందిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో నాట్య, జానపద, బుర్రకథ కళాకారులకు పూర్తిస్థాయి జీవనోపాధి దక్కడం లేదు. సరైన ఆధారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వేగవంతం కాకపోతే కాలగర్భంలో కలిసిపోతున్న ఇలాంటి అరుదైన కళలను కాపాడుకోవడం కష్టమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే వేదికపై ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడుతూ సినిమా రంగానికి భాషా సరిహద్దులు లేవని గొప్పగా నిరూపించారు. ఉత్తరాంధ్ర జానపద సంస్కృతికి ప్రతీక అయిన గరివిడి లక్ష్మి బయోపిక్‌కు.. తెలంగాణ బిడ్డ అయిన చరణ్ అర్జున్ సంగీతం అందించడం కళారంగ గొప్పతనాన్ని చాటుతుందన్నారు. ఇదే సందర్భంలో సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ ఎదుర్కొన్న నిరాశను ప్రస్తావిస్తూ.. ఇండస్ట్రీని మనం వెతుక్కుంటూ వెళ్లాల్సిన పనిలేదని.. మనలోని టాలెంటే ఇండస్ట్రీని మన దగ్గరకు రప్పిస్తుందని ఎమోషనల్ సపోర్ట్ ఇచ్చారు. అలాగే తనను డైరెక్టర్‌గా మార్చడంలో స్ఫూర్తిగా నిలిచిన లెజెండరీ రైటర్ ఎల్.బి. శ్రీరామ్ గారితో ఉన్న అనుబంధాన్ని హరీష్ కృతజ్ఞతతో గుర్తుచేసుకున్నారు. ఈ చిత్రానికి సంబంధించి కాస్ట్ అండ్ క్రూ విషయానికొస్తే.. ఉత్తరాంధ్ర జానపద కళాకారిణి గరివిడి లక్ష్మి టైటిల్ రోల్‌లో టాలెంటెడ్ హీరోయిన్ ఆనంది నటిస్తున్నారు. రాగ్ మయూర్, నరేష్, రాశి, ఎల్.బి. శ్రీరామ్, అవసరాల శ్రీనివాస్, అంకిత్ కొయ్య, శరణ్య ప్రదీప్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గౌరీ నాయుడు జమ్ము ఈ చిత్రానికి దర్శకత్వం వహించగా, చరణ్ అర్జున్ సంగీతం అందించారు. సాధారణ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా ఇలాంటి నేటివ్, బయోపిక్ సబ్జెక్టులను ఎంచుకోవడం నిర్మాత విశ్వప్రసాద్ ప్యాషన్‌ను తెలియజేస్తుందని హరీష్ శంకర్ కొనియాడారు. ప్రేక్షకుల హృదయాలను హత్తుకునేలా తెరకెక్కిన ఈ అరుదైన చిత్రం అక్టోబర్ 17న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రతి ఒక్కరూ థియేటర్లకు వెళ్లి ఇలాంటి స్వచ్ఛమైన చిత్రాలను ఆదరించాలని సినీ ప్రముఖులు పిలుపునిచ్చారు.

15 కోట్ల వ్యూస్.. ఇది హిందీ బెల్ట్‌లో విజయ్-రష్మిక క్రేజ్‌కి నిదర్శనమా?

ఉత్తరాది ప్రేక్షకుల్లో టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీడీ సినిమా రిలీజైనా లేదా ఏదైనా బ్రాండ్‌కు అంబాసిడర్‌గా వ్యవహరించినా నార్త్ ఆడియెన్స్ నుంచి ఎప్పుడూ భారీ స్పందన లభిస్తుంటుంది. అయితే తాజాగా తన సతీమణి, కో-స్టార్ రశ్మిక మందన్నతో కలిసి చేసిన ఒక హిందీ పాడ్‌కాస్ట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టించింది. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం -రణబాలి- ప్రమోషన్లలో భాగంగా హోస్ట్ శుభాంకర్ మిశ్రాతో వీరు ఈ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు ఈ క్రేజీ పాడ్‌కాస్ట్ విడుదలైన క్షణం నుంచి రికార్డు స్థాయి వ్యూస్‌తో దూసుకుపోతూ ఇప్పటివరకు ఏకంగా 150 మిలియన్లకు పైగా (15 కోట్ల మందికి పైగా) వ్యూస్‌ను సాధించింది. ముఖ్యంగా హోస్ట్ శుభాంకర్ మిశ్రా ఇన్‌స్టాగ్రామ్ పేజీలో పోస్ట్ చేసిన ఈ పాడ్‌కాస్ట్‌కు వంద మిలియన్లకు పైగా వ్యూస్ రావడం విశేషం. అలాగే యూట్యూబ్‌లో కేవలం 24 గంటల్లోనే 5 మిలియన్లకు పైగా వ్యూస్‌ను దక్కించుకోవడంతో పాటు.. ఫేస్‌బుక్‌లోనూ రికార్డులు సృష్టించింది. రకరకాల మీమ్ పేజీల రీచ్‌ను కూడా కలుపుకుంటే.. ఈ పాడ్‌కాస్ట్ మొత్తంగా 500 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుని ట్రెండింగ్‌లో నిలిచింది. విజయ్ ఇమేజ్ ఉత్తరాదినా ఎలా పెరుగుతోందో విశ్లేషించాలంటే కాస్త గతంలోకి వెళ్లాలి. హిందీ బెల్ట్‌లో విజయ్ దేవరకొండ స్టామినా ఏపాటిదో -అర్జున్ రెడ్డి- సినిమా నాటి నుంచే ఉత్తరాది ప్రేక్షకులు గుర్తించారు. ఆ సినిమాను హిందీలో -కబీర్ సింగ్-గా రీమేక్ చేయడానికి ముందే ఓటీటీలు సహా రకరకాల వేదికల ద్వారా నార్త్ ఆడియెన్స్ దానిని చూసి విజయ్ నటనకు ఫిదా అయ్యారు. ఆ తర్వాత -లైగర్- ఫలితం ఎలా ఉన్నా హిందీ ప్రేక్షకులతో కనెక్ట్ అయ్యేందుకు విజయ్ ఎప్పుడూ కొత్త ఐడియాలతోనే ముందుకు వెళుతూనే ఉన్నారు. ప్రకటనలు, పాడ్‌కాస్ట్‌లు, హిందీ ఛానెల్ ఇంటర్వ్యూల ద్వారా అతడు తన పాపులారిటీని మరింత పెంచుకుంటూనే ఉన్నారు. తాజాగా రశ్మికతో కలిసి చేసిన ఈ హిందీ పాడ్‌కాస్ట్ ద్వారా నార్త్ మార్కెట్‌లో వీడీకి ఉన్న క్రేజ్ మరోసారి స్పష్టమైంది. దేవరకొండతో పాటు నేషనల్ క్రష్ రష్మిక కూడా జోడీగా పాడ్ కాస్ట్ లో కనిపించడం పెద్ద మైలేజ్ ని ఇచ్చింది. పైగా ఈ జంట పెళ్లి తర్వాత ఇలా కనిపించడంతో యూత్ దానిని విపరీతంగా వైరల్ చేసారు. విజయ్ దేవరకొండ - రశ్మిక మందన్న జంటగా నటిస్తున్న -రణబాలి- చిత్రంపై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ అక్టోబర్ 16న విజయదశమి పండుగ కానుకగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. నార్త్, సౌత్ అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లోనూ సినిమాపై మంచి బజ్ ఏర్పడింది. ఈ తరుణంలో ఈ జంట పాల్గొన్న ఫస్ట్ హిందీ పాడ్‌కాస్ట్‌కు వచ్చిన రికార్డు స్థాయి స్పందన సినిమాపై హైప్‌ను మరింత పెంచేసింది. అద్భుత ప్రదర్శన మొత్తానికి ఒక ప్రమోషనల్ ఇంటర్వ్యూతోనే వందలాది మిలియన్ల వ్యూస్ సాధించడం అనేది హిందీ బెల్ట్‌లో విజయ్ దేవరకొండ రేంజ్ ఏంటో నిరూపిస్తోంది. కంటెంట్ బలంతో పాటు ప్రేక్షకులతో కనెక్ట్ అయ్యే ఫేస్ వేల్యూ ఉంటే నార్త్ మార్కెట్‌లో ఏ స్థాయిలో ఆదరణ లభిస్తుందో దీని ద్వారా మరోసారి రుజువైంది. మరి విడుదలకు ముందే సోషల్ మీడియాని షేక్ చేస్తున్న -రణబాలి- జోడీ పెద్ద తెరపై ఎలాంటి మ్యాజిక్ చేసిందో.. బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి. విజయ్- రష్మిక జంటగా నటించిన రణబాలి చిత్రానికి రాహుల్ సాంకృత్యాయన్ దర్శకత్వం వహించారు.

వెండితెర ప్రేమికులుగా రియల్ కపుల్స్

నిజజీవిత జంటలు వెండితెరపై అలరించడం ఎప్పుడూ ఒక ప్రత్యేక ఆకర్షణే. నిజ జీవితంలో ప్రేమించుకుని లేదా వివాహం చేసుకుని.. ఆ తర్వాత ఆన్-స్క్రీన్‌లోనూ జంటగా కనిపించి ప్రేక్షకులను అలరించిన జోడీల ట్రెండ్ ఇప్పుడు మరింత ఊపందుకుంటోంది. టాలీవుడ్ క్రేజీ కపుల్ విజయ్ దేవరకొండ - రష్మిక మందన్న ప్రస్తుతం అత్యంత ప్రతిష్టాత్మకమైన -రణబాలి- చిత్రంలో జంటగా నటిస్తూ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతున్నారు. అలాగే బాలీవుడ్‌లో కొత్తగా పెళ్లయిన సోనాక్షి సిన్హా- జహీర్ ఇక్బాల్ జంటగా నటిస్తున్న -తు హై మేరి కిరణ్- సినిమా ట్రైలర్ అక్టోబర్ 6న విడుదల కానుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. మరోవైపు స్టార్ కపుల్స్ రణ్‌బీర్ కపూర్ - ఆలియా భట్ కూడా సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం -లవ్ అండ్ వార్- తో వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారు. - ఆస్కార్ వేదికపై తమిళ్... ‘రాకా’తో సాధ్యమా? ఈ కోవలోనే మరికొన్ని రియల్ లైఫ్ జోడీల ఆన్-స్క్రీన్ ప్రయాణం కూడా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే -షేర్షా- చిత్రంతో అందరినీ అలరించిన సిద్ధార్థ్ మల్హోత్రా- కియారా అద్వానీ జంట మరో కొత్త సినిమా కోసం సన్నాహాలు చేస్తున్నారనే వార్తలు ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నాయి. అలాగే గతంలో -మహాసముద్రం- చిత్రంలో కలిసి నటించిన సిద్ధార్థ్ - అదితి రావ్ హైదరీల జోడీ కూడా రియల్ లైఫ్‌లో ఒక్కటైన తర్వాత మరో కొత్త ప్రాజెక్ట్‌లో కలిసి నటిస్తారనే ఆసక్తి అభిమానుల్లో ఉంది. ఇలా నిజ జీవితంలో జంటగా ఉన్న నటీనటులు వెండితెరపై కూడా తమ కెమిస్ట్రీని రిపీట్ చేస్తుండటం సినిమాపై అదనపు క్రేజ్‌ను తెచ్చిపెడుతోంది. ఇక టాలీవుడ్ విషయానికి వస్తే.. ఇటీవల వివాహబంధంతో ఒక్కటైన నాగచైతన్య - శోభిత ధూళిపాల జోడీని వెండితెరపై ఎప్పుడెప్పుడు చూస్తామా? అని అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ రియల్ లైఫ్ జోడీని ఒకే ఫ్రేమ్‌లో చూడాలంటే ఏ దర్శకుడు సాహసం చేస్తారనే చర్చ టాలీవుడ్‌లో జోరుగా సాగుతోంది. త్వరలో అప్‌కమింగ్ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉన్న దర్శకుడు చందు మొండేటి లాంటి టాలెంటెడ్ డైరెక్టర్లు వీరిద్దరితో ఎలాంటి కథతో సినిమా తెస్తారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మొత్తానికి రీసెంట్ టైమ్స్‌లో రియల్ జోడీల ఆన్-స్క్రీన్ రొమాన్స్ ప్రేక్షకులకు అంతులేని వినోదాన్ని పంచుతోంది. సీనియర్లలో అక్కినేని నాగార్జున, అమల జంట విషయానికి వస్తే.. వీరు పెళ్లికి ముందే పలు చిత్రాల్లో జంటగా నటించి ప్రేక్షకులను ఎంతగానో అలరించారు. -కిరాయి దాదాలు-,-శివ-,-ప్రేమ యుద్ధం-, -అగ్ని పుత్రుడు- వంటి విజయవంతమైన చిత్రాల్లో వీరు కలిసి నటించారు. ఆ తర్వాత పరస్పరం ఇష్టపడి పెద్దల

అంగీకారంతో 1992లో వివాహం చేసుకున్నారు. అయితే విశేషం ఏమిటంటే.. పెళ్లి అయిన తర్వాత అమల పూర్తి సమయం నటనకు దూరంగా ఉంటూ కేవలం వ్యక్తిగత జీవితం - జంతు సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. అందువల్ల వీరు పెళ్లి తర్వాత ఏ సినిమాలోనూ కలిసి నటించలేదు. అద్భుత ప్రదర్శన ఇక పలు చలనచిత్ర పరిశ్రమలలో (బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్) నిజ జీవితంలో ప్రేమించి పెళ్లి చేసుకున్న నటీనటులు ఆన్-స్క్రీన్‌లోనూ జంటగా అలరించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. బాలీవుడ్‌లో రిషి కపూర్ - నీతూ కపూర్, అభిషేక్ బచ్చన్ - ఐశ్వర్య రాయ్, అజయ్ దేవగణ్ - కాజోల్, అలాగే ఇటీవలి కాలంలో దీపికా పదుకొణె - రణ్‌వీర్ సింగ్ వంటి జంటలు తమ నిజ జీవిత బంధానికి ముందో లేదా ఆ తర్వాతో సినిమాల్లో జంటగా నటించి మెప్పించారు. అలాగే టాలీవుడ్‌లో మహేష్ బాబు - నమ్రత (పెళ్లికి ముందు -వంశీ- చిత్రంలో), కోలీవుడ్‌లో సూర్య - జ్యోతిక (కాకా కాక, చంద్రముఖి తదితర చిత్రాలు), అజిత్ - శాలిని (అమరకలం), మాలీవుడ్‌లో బిజు మీనన్ - సంయుక్త వర్మ వంటి ఎంతోమంది రియల్ కపుల్స్ వెండితెరపై కూడా ప్రేమికులుగా- భార్యాభర్తలుగా నటించి తమ అద్భుతమైన కెమిస్ట్రీతో ప్రేక్షకులను అలరించారు.

GODAVARI BHAVISHATH
VAARTHA
GODAVARI SPECIAL BULLITIN

Preparing Action Plan to Address Every Village Problem in Husnabad: Ponnam

Hyderabad: BC Welfare Minister Ponnam Prabhakar on Tuesday said an action plan was being chalked out to solve the problems of every village in Husnabad Assembly constituency. He said that road problems have been identified in Pariveda village and all necessary steps will be taken to solve them. He said that the development of villages is a continuous process and that efforts are being made to develop Husnabad constituency in all sectors and make it a role model in the state. The Minister clarified that the problems of the people will be identified at the field level and they will be solved in order of priority. As part of the Palle Palleku Ponnam Anna – Palle Pallelo Prajapalana program, Prabhakar visited Pariveda village in Koheda mandal of Husnabad constituency of Siddipet district on Tuesday. Stating that farmers should be made aware of alternative crops, the Minister instructed the officials to create awareness in advance so that farmers do not face difficulties due to the effects of El Nino. He suggested that awareness programs should be organized to ensure that farmers and the public are alert in view of climate change.

Prabhakar said that the Jalasiri program is being implemented in the village to prevent water problems and suggested that everyone should set up irrigation pits at their homes. The Minister inspected the oil palm crop cultivated on five acres by farmer Gavva Rajireddy of the village. The farmer explained his experiences to the Minister that with oil palm cultivation, there is less danger of monkeys and thieves, there is a possibility of selling the crop without any loss, and the need for water is also less compared to other crops.

The Minister suggested that farmers should focus on cultivating silk and horticultural crops along with oil palm and develop alternative sources of income. He instructed the officials and public representatives to take steps to create awareness among farmers in coordination and take up oil palm cultivation on about 300 acres. The minister assured that an additional Rs. 10 lakh will be allocated for village development. The Gauravelli project will be completed by next year.

Imanvi Sets Hearts Racing In Effortless Denim Glam

Imanvi, the stunning heroine of Prabhas' much-awaited period drama Fauzi, just dropped a series of breathtaking photos that capture pure golden-hour magic. Dressed in a casual denim jacket over a white crop top and jeans, she poses with effortless elegance against rustic brick walls and sunlit stairs. The black-heart-filled post from her account highlights her natural charm and rising star power opposite the Rebel Star. She bagged Fauzi based on her social media-given popularity. She is a classical dancer.

Lionel Messi Readies For Final Farewell in Argentina Send-Off

Buenos Aires: Lionel Messi will bring the curtain down on his glittering Argentina career on Tuesday with a farewell friendly against Benin that marks the dawn of a new era for the South American champions. After more than two decades of service to his country, the 39-year-old superstar will hand over the captain's armband for good as he makes his final appearance in the Albiceleste jersey at the Estadio Monumental in Buenos Aires.

Messi will be joined for his international swansong by 85,000 spectators and several of the teammates with whom he reached the pinnacle of football at the 2022 World Cup in Qatar, alongside members of Argentina's emerging generation. The friendly marks a symbolic passing of the torch for a player whose international legacy includes a World Cup title, two Copa America crowns and the Finalissima. Messi also bows out as Argentina's record appearance-maker and leading scorer, with 125 goals in 207 games, as well as a record 68 assists. His farewell comes two and a half months after Argentina's ill-tempered World Cup final defeat to Spain in New Jersey, where Messi exited in tears after making little impression. "I gave it my all; I have nothing left to give, and besides, there are great young players coming up who deserve their chance," Messi wrote when announcing his international retirement in August.Messi remains under contract with Inter Miami until 2028, although following the death of his father, Jorge, two months ago, he revealed he may hang up his boots for good sooner than anticipated. Friends reunited Members of Argentina's 2022 World Cup-winning squad -- the players who delivered the country's third star -- and their families will join Messi for Tuesday's farewell against Benin, ranked 93rd in the world.

INDIA Bloc MPs Stopped, Stage Dharna Seeking CEC Gyanesh's Resignation

Select Deccan Chronicle Now INDIA bloc MPs, including Leaders of Opposition Mallikarjun Kharge and Rahul Gandhi, on Tuesday marched from Parliament House complex towards the Election Commission but were stopped by police on Parliament Street, where they sat on a dharna demanding Chief Election Commissioner Gyanesh Kumar's resignation. The MPs were stopped in front of the NITI Aayog office, on the stretch between NITI Aayog and Akashvani Bhavan leading towards the Election Commission headquarters.

After being prevented from proceeding further, they sat on the road in protest. Opposition MPs carried cutouts depicting Kumar in an RSS uniform and raised slogans, including "BJP hai CEC hai", "Vote chor, gaddi chhod" and "Democracy not for sale".

In a post on X, Gandhi posted, "Gyanesh it's done bro. Time to resign". TMC leaders Abhishek Banerjee, Derek O Brien, Congress leader Priyanka Gandhi Vadra, SP chief Akhilesh Yadav and CPI (M) leader John Brittas were among those who took part in the march Heavy security deployment and barricading had been put in place in and around Parliament and the Election Commission headquarters ahead of the march. Security personnel were stationed in the area much before the MPs began arriving. The MPs gathered at Parliament's Makar Dwar before setting off towards Nirvachan Sadan, the Election Commission headquarters.

Ahead of the march, opposition MPs questioned the security arrangements and stepped up their demand for Kumar's resignation, citing the Supreme Court's observations on changes to Form 6, the statutory application for enrolment as a voter. Congress MP Imran Masood accused Kumar of eroding public trust in the Election Commission. "Across the country, the institution that Gyanesh Kumar headed was an institution the entire country trusted, an institution the entire country took pride in and felt proud of. Questions were never raised over its impartiality. One person has broken that trust," he told PTI Videos. "And an entire nexus is working together. We will question Gyanesh Kumar, and the BJP chief ministers will start giving the answers," he alleged. CPI MP P Sandosh Kumar said the Supreme Court's observations on Monday had strengthened the opposition's objections to the additional declaration attached to Form 6 during the Special Intensive Revision (SIR) of electoral rolls. "On September 26, there was a press statement by the Commission and it was stated that the entire process related to Form 6 has been ratified by the Supreme Court. Whereas it has been proven that it is an entirely misleading statement," he alleged. Calling the CEC a "Cheating Election Commissioner", the CPI leader said opposition parties had been agitating against the provisions since 2025 and would intensify their movement. Shiv Sena (UBT) MP Sanjay Raut questioned the scale of security deployment ahead of the march, saying the MPs intended to proceed peacefully. "We are MPs. We are members of Parliament. We are also citizens of this country. Why is there a need to deploy such a large force to stop us? We will walk and go. We are unarmed," he said. Raut claimed that Border Security Force and CISF personnel had been deployed and security outside ministers' residences increased. Accusing Kumar of misleading the public over the Supreme Court's position on Form 6, he said the CEC had "no moral right" to continue in office. The Supreme Court on Monday said it had not approved any modified version of Form 6 and would examine the Election Commission's records to ascertain whether changes had been made and who had authorised them. The observations were made while hearing a petition challenging alleged unilateral decisions by Kumar. In its September 26 statement, the Commission had said the declaration attached to Form 6 for SIR had been upheld by the Supreme Court, while forms prescribed under the Registration of Electors Rules, 1960, would be used outside the SIR period. The protest comes amid an opposition campaign over alleged irregularities in the SIR exercise and reports of differences within the three-member Commission. The poll body has rejected suggestions of a split and maintained that decisions relating to SIR were taken unanimously.

Pakistan, Saudi Arabia, Turkiye Agree on Rapid Military Deployment in the Kingdom

Islamabad: Pakistan, Saudi Arabia and Turkiye have agreed to take measures for the rapid deployment of military forces in the kingdom amid escalating tensions between Saudi Arabia and Yemen's Houthis, according to a media report. The Strategic Political and Defence Committee (SPDC) of the trilateral Makkah Defence Alliance held an emergency meeting in Riyadh on Monday to address the security developments and threats facing Saudi Arabia, Dawn reported, quoting Pakistan's Foreign Office (FO).

The trilateral defence agreement, signed by Pakistan, Saudi Arabia and Turkiye in August, establishes a framework for collective deterrence and stipulates that an armed attack against any one of them would be regarded as an attack against all. "The committee decided to move immediately to the practical implementation of the collective defence commitments and to take the necessary measures to provide the agreed military forces and capabilities and ensure their rapid deployment in the kingdom," Dawn reported quoting the Joint Statement issued after the meeting.

The statement did not give any details or schedule of troop deployment. It also did not specifically name the Houthis as a threat, but the development comes against the backdrop of Houthi attacks on Saudi Arabia. Deputy Prime Minister Ishaq Dar, Defence Minister Khawaja Asif, and Chief of Army Staff Field Marshal Asim Munir attended the meeting from Pakistan's side. Khawaja Asif, in a telephone interview to Geo News programme 'Aaj Shahzeb Khanzada Kay Saath', said that Pakistan and Turkiye had a "presence in theatre", but only Saudi troops were involved in combat operations.

"Whatever assistance they require is being provided. But right now, the Turkish and Pakistani armies are playing a supportive role," he said, noting that Pakistan was involved in reconnaissance. The three members of the Makkah alliance also condemned the attempted targeting of the holy cities of Makkah and Madina, as well as the continuing attacks targeting cities and civilian and economic facilities in Saudi Arabia, the statement said.

The FO said Pakistan and Turkiye commended the Saudi armed forces for their vigilance, readiness and professionalism in countering threats and attacks and safeguarding the kingdom's security and territorial integrity. The SPDC meeting was held as Yemen's Saudi-led coalition government launched a major military campaign on Sunday to recapture territory held by the Houthis, the report said.

Harmanpreet Kaur Steps Down as India Women's Cricket Team Captain

New Delhi: Indian women's cricket team's long-serving captain Harmanpreet Kaur on Tuesday stepped down from her position in all three formats, saying that she has done her duty as leader and is now "ready to play for the love of the game again." Harmanpreet's announcement came after a BCCI review meeting in Guwahati to evaluate the team's trajectory in the past few months. Chaired by BCCI secretary Devajit Saikia, the meeting was attended by Harmanpreet, vice-captain Smriti Mandhana and head coach Amol Muzumdar. The 37-year-old led the Indian T20 side for a decade, taking over the position in 2016, and was elevated to ODI captaincy in 2022 before becoming the all-format leader in 2023. "Today, I step down as captain of the Indian Women's Cricket Team across all formats," she posted on her instagram account. "This is not an easy decision. It carries years of memories, emotions, sacrifices, and moments that will stay with me for the rest of my life," Harmanpreet said in a lengthy statement.

దసరా సెలవులపై క్లారిటీ ఇచ్చిన విద్యాశాఖ

గోదావరం అక్టోబర్ 6జి ఎస్ బి వార్త : రాష్ట్రంలో స్కూళ్లకు అకడమిక్ క్యాలెండర్ ప్రకారమే దసరా సెలవులు ఉంటాయని విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈనెల 12 నుంచి 21 వరకు హాలిడేస్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. అయితే 10న రెండో శనివారం, 11న సండే కావడంతో రెండు రోజుల ముందుగానే సెలవులు మొదలు కానున్నాయి. 22న స్కూళ్లు రీఓపెన్ అవుతాయి.

కేసనకుర్రులో అభివృద్ధి పనులకు శ్రీకారం

పల్లె పండుగ 3.0లో రూ.2.67 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

ఐ.పోలవరం, అక్టోబర్ 6 (జీఎస్‌బీ వార్త): కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా ఐ.పోలవరం మండలం కేసనకుర్రు పంచాయతీ పరిధిలో రూ.2.67 కోట్ల విలువైన సుమారు 20 అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రోడ్లు, డ్రైన్లు, సిమెంట్ రోడ్లు, తాగునీటి సదుపాయాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. జాంబవానిపేట, పేర్రాజు చెరువుల్లో నిర్మించిన వాటర్ ట్యాంకులను ప్రారంభించడంతో పాటు, జాంబవానిపేట అంగన్వాడీ కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. పర్యటనలో భాగంగా అల్లూరివారి చెరువు, పెద్దపాలెం పాఠశాలలను ఎమ్మెల్యే సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల చదువు, ఉపాధ్యాయుల పనితీరు, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే ప్రజలతో మమేకమై వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కేసనకుర్రు పంచాయతీ అభివృద్ధికి రూ.6 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించారని గ్రామస్థులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలోనూ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని తెలిపారు. కేసనకుర్రు గ్రామంలో ఇప్పటివరకు రూ.6 కోట్లకు పైగా నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, మండల పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు, చెల్లి అశోక్, కూటమి నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ ప్రాంగణంలో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం

సుమారు 300 మందికి ఉచితంగావైద్యపరీక్షలుఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు

: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు

కాకినాడ సిటీ అక్టోబర్ 6 జి ఎస్ బి వార్త : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు ఈశ్వర్ రాజు వర్మ (సాయిబాబు రాజు) ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రాంగణంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్య బృందం పాల్గొని గ్రంథాలయ సిబ్బందికి, నిత్య పాఠకులకు మరియు స్థానికులకు కంటి, దంత సంబంధిత వ్యాధులతో పాటు పలు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం సుమారు 300 మందికి పైగా లబ్ధిదారులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా భూపతిరాజు ఈశ్వర్ రాజు వర్మ మాట్లాడుతూ, ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవన విధానంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకోవాలని, ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.జె.ఎల్. కుమారి, ఉప గ్రంథాలయ అధికారి కె. కిశోర్, సీనియర్ అసిస్టెంట్ ఎం. శ్రావ్య, సాయి మరియు ఇతర సిబ్బంది పాల్గొని వైద్య శిబిరం విజయవంతానికి సహకరించారు.

కలెక్టర్, జేసీలను కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్

గ్రంథాలయ సెస్ నిధులు త్వరగా విడుదల చేయాలని విజ్ఞప్తి

కాకినాడ సిటీ అక్టోబర్ 6 జి ఎస్ బి వార్త : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి, నిర్వహణ కోసం కేటాయించిన సెస్ నిధులను త్వరితగతిన విడుదల చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతిరాజు ఈశ్వర్‌రాజు వర్మ (సాయిబాబు రాజు) జిల్లా యంత్రాంగాన్ని కోరారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి (లేదా హరేంధిర ప్రసాద్), జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ లను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల్లో నెలకొన్న పలు సమస్యలు, అభివృద్ధి పనులపై వారితో సమగ్రంగా చర్చించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, గ్రంథాలయాల నిర్వహణ సజావుగా సాగాలన్నా, పాఠకులకు మౌలిక వసతులు కల్పించాలన్నా స్థానిక సంస్థల నుంచి రావాల్సిన సెస్ నిధులు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆ నిధులను ఆలస్యం లేకుండా వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని గ్రంథాలయాలను మరింత ఆధునీకరించి, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువతకు అవసరమైన పుస్తకాలు, డిజిటల్ సదుపాయాలు సమకూర్చేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్రంథాలయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్, జేసీలు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కే.జే.ఎల్. కుమారి, ఉప గ్రంథాలయ అధికారి కిషోర్, సిబ్బంది శ్రావ్యతో పాటు ఇతర గ్రంథాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆటో కార్మికుల భారీ అన్నదానం : 5 వేల మందికి ప్రసాద వితరణ

కాకినాడ సిటీ అక్టోబర్ 6 జి ఎస్ బి వార్త : గత 20 ఏళ్లుగా సంప్రదాయబద్ధంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తూ, సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆటో కార్మికుల సేవలు అత్యంత అభినందనీయమని నగర గణేశ ఉత్సవ సమితి కొనియాడింది. స్థానిక సిటీ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద 'జై గణేష్ యూనియన్' ఆధ్వర్యంలో 60 మంది ఆటో కార్మికులు లక్ష రూపాయల వ్యయంతో దాదాపు 5 వేల మందికి మంగళవారం భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. అంతేకాకుండా 108 మంది దాతల ఇళ్లకు సంప్రదాయ తాటాకు బుట్టల్లో అన్నప్రసాదాన్ని పంపించి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు నగర గణేశ ఉత్సవ సమితి అధ్యక్షుడు దూసర్లపూడి రమణరాజు స్వామివారికి ప్రత్యేక మంగళహారతి పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో కార్మికులు కష్టపడి సంపాదించిన సొమ్ముతో ఏటా ఇంతటి మహత్తర సేవా కార్యాన్ని నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. జై గణేష్ యూనియన్ ఆధ్వర్యంలో తలపెట్టిన గణపతి మందిరం నిర్మాణం, కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు ప్రభుత్వం తగిన సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జై గణేష్ యూనియన్ నాయకులు గోపి శ్రీనివాసరావు, మండ అప్పారావు, పి. లక్ష్మీనారాయణ, ఎన్. సత్యనారాయణ, దేశీలంక ప్రసాద్‌లతో పాటు ఉత్సవ సమితి ప్రతినిధులు కోలా ఎల్లారావు, కాజా సత్యవరప్రసాద్, అయోధ్య రామయ్య, పులి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముంగిట్లోనే మెరుగైన వైద్యం

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

పెద్దాపురం, ప్రత్తిపాడుల్లో 4 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ప్రారంభం

హాజరైన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ, కొండబాబు

కాకినాడ సిటీ అక్టోబర్ 6 జి ఎస్ బి వార్త : గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన, ఉచిత వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం కృష్ణా జిల్లా నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 259 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు)లను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశ మందిరం నుంచి కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరయ్యారు. పెద్దాపురం నియోజకవర్గంలోని కట్టమూరు, పవర... ప్రత్తిపాడు నియోజకవర్గంలోని పెద్దనాపల్లి, పోతులూరు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఆరోగ్య కేంద్రాల శిలాఫలకాలను ప్రజాప్రతినిధులు, కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చిన్నపాటి అనారోగ్య సమస్యలకూ ప్రజలు జిల్లా కేంద్రంలోని పెద్ద ఆసుపత్రులకు వచ్చి ప్రయాణ ఖర్చులు, పని దినాలు కోల్పోవద్దని సూచించారు. గ్రామంలోనే సీహెచ్‌వో, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉంటూ 14 రకాల వైద్య పరీక్షలు, 105 రకాల ఉచిత మందులు అందిస్తారని తెలిపారు. జిల్లాలో మొత్తం 410 విలేజ్ క్లినిక్‌లకు గాను, నిర్మాణంలో ఉన్న 177 నూతన భవనాలను డిసెంబర్ నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూఈ క్లినిక్స్‌లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వైద్యంతో పాటు బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నిర్ధారణ, టెలిమెడిసిన్, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు, యోగా శిక్షణ అందుబాటులో ఉంటాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ మాట్లాడుతూకూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తోందన్నారు. జిల్లాలోని 177 కేంద్రాల్లో ఒక్క ప్రత్తిపాడు నియోజకవర్గానికే అత్యధికంగా 29 కేంద్రాలు మంజూరయ్యాయని, ఒక్కో కేంద్రానికి రూ.36 లక్షల చొప్పున వెచ్చించి అత్యుత్తమ వసతులతో నిర్మిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. చలమయ్య, డీఐవో డాక్టర్ కె.వి. సుబ్బరాజు, సీపీఎం డాక్టర్ జి. లక్ష్మి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వి. అరుణ, డాక్టర్ ఐ. ప్రభాకర్, డాక్టర్ ఎన్. ప్రశాంతి, పంచాయతీరాజ్ ఎస్ఈ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు... ప్రజా సంక్షేమ కాముకుడు ఎమ్మెల్యే వనమాడి కొండబాబు!

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారి సన్నిధిలో వరుణ యాగం

రైతన్నల కష్టాలు తీరాలనే తపనతో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాకినాడ సిటీ శాసనసభ్యులు

కాకినాడ సిటీ అక్టోబర్ 6 జి ఎస్ బి వార్త : ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం ముందుంటూ, ప్రజల క్షేమాన్ని తన శ్వాసగా భావించే ప్రజా నాయకుడు, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు మరోసారి తన ఉదార స్వభావాన్ని, రైతు పక్షపాత దృక్పథాన్ని చాటుకున్నారు. 'ఎల్ నినో' ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రజలకు తాగు, సాగునీటి ఇబ్బందులు కలగకూడదని, అన్నదాతల మోముల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ఆయన మంగళవారం సూర్యారావుపేటలోని శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో వరుణ యాగాన్ని నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ యాగంలో స్వయంగా పాల్గొన్న కొండబాబు, రాష్ట్రం సస్యశ్యామలం కావాలని, రైతన్నల పంటలు సమృద్ధిగా పండాలని నిష్టతో ప్రార్థించారు. రైతుల కష్టం తెలిసిన నాయకుడిగా, వారి కళ్లల్లో ఆనందం చూడటమే తన ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన రుజువు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ.. "రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. ఎల్ నినో పరిస్థితుల వల్ల అన్నదాతలు ఎవరూ అధైర్యపడకూడదు. వరుణ దేవుని కరుణతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురవాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ పవిత్ర యాగం చేపట్టాం" అని పేర్కొన్నారు. కష్టకాలంలో దైవబలాన్ని, ప్రజాబలాన్ని నమ్ముకుని ప్రజల మేలు కోసం తపించే కొండబాబు నాయకత్వాన్ని స్థానిక ప్రజలు, రైతులు వేనోళ్ల కొనియాడుతున్నారు. ఈ మహోన్నత కార్యక్రమంలో ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబు, ఆలయ ఈవో వీర్రాజు చౌదరి, ఆలయ చైర్మన్ గ్రంధి బాబ్జి, ప్రముఖ నాయకులు నెక్కంటి శ్రీనివాస్ చౌదరి, సీకోటి అప్పలకొండ, బోనేపల్లి శ్రీనివాస్, పసుపులేటి వెంకటేశ్వరరావు, సుందరపల్లి సత్తిబాబు, గోపిశెట్టి బూరయ్య, బంగారు సత్యనారాయణ, గంజి గోపి, తాళ్లూరి కనకరాజు తదితరులు పాల్గొని ఎమ్మెల్యే చేసిన ఈ సత్కార్యాన్ని ప్రశంసించారు.

తాగునీటి సంపు, పైప్ లైన్, విద్యుత్ 4 పోల్ స్ట్రక్చర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కాకినాడ జిల్లా, జగ్గంపేట – అక్టోబర్ 06: జగ్గంపేట నియోజకవర్గం, జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామ పంచాయతీలో పల్లె పండుగ 3.0 మహా సంబరంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్య శాఖ పర్యవేక్షణలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. గ్రామంలో రక్షిత మంచినీటి పథకం కింద జి.పి ఢ జడ్.పి.పి ఫండ్స్ నిధులు రూ. 40.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన 2 లక్షల 50 వేల లీటర్ల సామర్థ్యం గల త్రాగునీటి సంపు ఢ పైప్ లైన్ నిర్మాణము మరియు గ్రామీణ త్రాగునీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ 4 పోల్ స్ట్రక్చర్ ను జగ్గంపేట శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పల్లె పండుగ 3.0 ద్వారా ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతోందని, కాట్రావులపల్లి ప్రజల చిరకాల కోరిక అయిన మంచినీటి సంపును 40 లక్షలతో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. మీ నాయకుడు ముసిరెడ్డి నాగేశ్వరరావు గ్రామ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తూ ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని అటువంటి నాయకుడిని మీరు ఎవరో వదులుకోవద్దు అని అన్నారు. రాబోయే రోజుల్లో కాట్రావులపల్లి గ్రామంలో నాగేశ్వరరావు కోరిన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని జ్యోతుల నెహ్రూ తెలిపారు. అనంతరం కాట్రావులపల్లి గ్రామానికి అత్యధిక నిధులతో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తానే స్వయంగా రాసిన సన్మాన పత్రాన్ని చదివించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడప భరత్, జీను మణి బాబు,ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, మారిశెట్టి భద్రం, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పాండ్రంగి రాంబాబు,రేఖ బుల్లి రాజు, గెద్దాడ సత్యవేణి, దాసరి సీతారామకృష్ణ,సుంకర సీతారామయ్య, రాయుడు శివప్రసాద్, కంటే రామారావు, పప్పు గణేశ్వరరావు,బిక్కిన బాబి,పోలినాటిధర్మానందకుమారి శాస్త్రి,వేమగిరి రాజు,సుంకర శ్రీనివాస్, ఎల్లాటి అమ్మాజీ, గుండుపల్లి సుజాత, లంక సత్తిరాజు,ఎమ్మార్వో జేవియర్ రమేష్, ఆర్డబ్ల్యూఎస్ జెఈ రాంజీ తదితరులు పాల్గొన్నారు.

కోరుకొండ లో 36వ శ్రీదేవీ నవరాత్రి మహోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ..

కోరుకొండ, అక్టోబర్ 6 (జి.ఎస్.బి వార్త) : కోరుకొండ –కాపవరం సెంటర్‌లో 36వ శ్రీదేవీ నవరాత్రి మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఉత్సవ కమిటీ పోస్టర్ను ఆవిష్కరించారు. 11వ తేదీ ఆదివారం ఉదయం గం. 08–09 నిమిషాలకు నీరుకొండ వర్ధన విజయభాస్కరరావు (బుజ్జి) దంపతులచే శ్రీరాజరాజేశ్వరి దేవి కలశ స్థాపన మరియు విశేష కుంకుమార్చనలు జరుగనున్నాయని తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, సభ్యులు, శ్రీదేవి మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్ల సీతారామశాస్త్రి, పండితులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు సో హిందూ ధర్మా పరిరక్షణ రామసేన అధ్యక్షులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాసరావు అతిథిగా హాజరుకానున్నారు. నవరాత్రి మహోత్సవంలో భాగంగా సామూహిక సహస్ర కుంకుమార్చన జరిగిందని, విశేష అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అదే వి విధంగా రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, తదితర నాయకులను విశిష్ట అతిథులుగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పచ్చారి వెంకటరమణ, కట్ట సత్తిబాబు, కొచ్చర్ల సాయిబాబు, కాలచర్ల శ్రీనివాస్, నల్లమిల్లి సత్తిబాబు, బండారు మల్లేశ్వరరావు,నీరుకొండ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరప లో ఫీల్డ్ అసిస్టెంట్ పనితీరు పై ఆరోపణలు

కరప, అక్టోబర్ 6:(జీఎస్ బి వార్త) మండల కేంద్రమైన కరప గ్రామ సచివాలయంలో మంగళవారం నిర్వహించిన ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ సమావేశం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఉపాధి హామీ పథకం అమలులో క్షేత్రస్థాయిలో అక్రమాలు, పక్షపాత ధోరణి చోటుచేసుకుంటున్నాయంటూ ఉపాధి కూలీలు, మేట్లు, గోకులం షెడ్ల లబ్ధిదారులు అధికారుల ఎదుట తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఫీల్డ్ అసిస్టెంట్ వీరబాబు వ్యవహార శైలిపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆయనపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. గ్రామస్థుల ఆరోపణల ప్రకారం ఉపాధి హామీ పథకం నిబంధనల మేరకు ప్రతి కుటుంబానికి కల్పించాల్సిన 100 రోజుల పనిని సమానంగా అందించడంలో విఫలమవుతున్నారని, కొందరు అనుకూల వ్యక్తులకే వరుసగా పనులు కల్పిస్తున్నారని ఆరోపించారు. అర్హత ఉన్న అనేక మంది కూలీలకు పనులు దక్కకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారని వారు వాపోయారు. పనుల కేటాయింపులో పారదర్శకత పాటించడం లేదని, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి అర్హులైన ప్రతి కుటుంబానికి పని కల్పించాలని అధికారులను కోరారు. ఇదే సమయంలో 2017, 2018, 2019 సంవత్సరాల్లో చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణాలకు సంబంధించిన నిధుల వ్యవహారం కూడా సోషల్ ఆడిట్ సమావేశంలో చర్చకు వచ్చింది. లబ్ధిదారులకు చేరాల్సిన నిధులు వారి ఖాతాల్లోకి కాకుండా ఫీల్డ్ అసిస్టెంట్ వ్యక్తిగత ఖాతాలోకి వెళ్లినట్లు ఆరోపణలు రావడంతో సమావేశంలో తీవ్ర చర్చ జరిగింది. ఈ నిధుల లావాదేవీలపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి, నిధులు ఎక్కడికి వెళ్లాయి, ఎవరి ఖాతాలకు బదిలీ అయ్యాయి, నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా జరిగిందా అనే అంశాలను స్పష్టంగా తేల్చాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. గోకులం షెడ్లకు సంబంధించిన నిధుల విషయంలో గతంలోనే ఎంపీడీవో, ఏపీవో అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని పలువురు లబ్ధిదారులు సోషల్ ఆడిట్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సెప్టెంబర్ 17న అధికారులకు ఫిర్యాదు చేసిన అనంతరం సెప్టెంబర్ 18, 19, 20 తేదీల్లో కొందరు గోకులం షెడ్ల లబ్ధిదారుల ఖాతాల్లోకి హడావుడిగా నగదు జమ చేసినట్లు గ్రామస్థులు ఆరోపించారు. ఫిర్యాదుల నేపథ్యంలోనే ఈ నగదు జమ జరిగిందా, అయితే దాని వెనుక ఉన్న కారణాలేమిటనే అంశంపై కూడా అధికారులు విచారణ చేయాలని వారు కోరారు. సమావేశంలో కూలీలు, మేట్లు, లబ్ధిదారులు తమ సమస్యలను ఒక్కొక్కటిగా అధికారుల ముందు వివరించడంతో కొంతసేపు పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తమకు న్యాయం జరిగే వరకు సమస్యను వదిలిపెట్టబోమని పలువురు స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా పేద కుటుంబాలకు జీవనోపాధి కల్పించాల్సి ఉండగా, పనుల కేటాయింపులోనే వివక్ష ఉంటే అర్హులైన కూలీలు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారాన్ని స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు. ఫిర్యాదులపై స్పందించిన ఎమ్మెల్యే అక్టోబర్ 8వ తేదీ గురువారం నాటికి ఉన్నతాధికారులతో పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఆదేశించినట్లు వెల్లడించారు. సోషల్ ఆడిట్ సమావేశంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ఆరోపణలను నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని అధికారులు తెలిపారు. విచారణలో ఆరోపణలు వాస్తవమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పథకం పనుల కేటాయింపు నుంచి గోకులం షెడ్ల నిధుల వరకు వచ్చిన ప్రతి ఆరోపణను సమగ్రంగా పరిశీలించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ముఖ్యంగా కూలీలకు సకాలంలో పనులు కల్పించడం, గతంలో చేపట్టిన పనులకు సంబంధించిన రికార్డులు, నిధుల లావాదేవీలను పరిశీలించడం, లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరాల్సిన మొత్తాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారుల విచారణతో అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చి, అక్రమాలకు పాల్పడిన వారు ఎవరైనా చర్యలు తీసుకోవడంతో పాటు అర్హులైన ప్రతి ఉపాధి కూలీకి న్యాయం జరగాలని గ్రామస్థులు ఆశిస్తున్నారు.

పీజీఆర్ఎస్ కు 198 అర్జీలు.. జిల్లా కలెక్టర్ డా. ఆర్.మహేష్ కుమార్

అమలాపురం (జీఎస్ బి వార్త) : పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్ గోదావరి భవన్ లో జరిగిన జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్.. జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నైదియ దేవీ, డీఆర్వో వి.సుబ్బారావు, ఎస్డీసీ డి.అచ్చుతాకుమారి, డీఆర్డీఏ పీడీ డి.రాంబాబు, డ్వామా పీడీ జీఎస్.రామ్ గోపాల్, సమగ్ర శిక్ష ఏపీడీ మమ్మి, జిల్లా స్వర్ణ గ్రామ వార్డు అధికారి వి.విజయలక్ష్మి తదితరులతో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, దరఖాస్తులు స్వీకరించారు. భూ రికార్డు ఆన్ లైన్ లో నమోదు, రీ సర్వే, భూ ఆక్రమణలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, పారిశుధ్యం, మురికి కాలువలకు పుడికతీత, ఇంటిస్థలం, గృహం, పింఛను, సదరం సర్టిఫికెట్, రోడ్లు మంజూరు వంటి అంశాలపై మొత్తం – 198 అర్జీలు అందాయి. ఈ అర్జీలను సంబంధిత అధికారులకు సూచిస్తూ సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వివిధ శాఖల్లో నమోదైన ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టిసారించి, సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అర్జీలన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యతతో కూడిన పరిష్కర నివేదికలు అర్జీదారులకు అందివ్వాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలను సక్రమంగా ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి జిల్లా కలెక్టర్ సూచించారు.

విదేశాలకు వెళ్లే ముందు వలసదారులు పూర్తి సమాచారాన్ని తెలుసుకోవాలి

అమలాపురం (జిఎస్ బి వార్త) : డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ప్రజలు విదేశాలకు వెళ్లే సమయంలో మోసాలకు గురికాకుండా, సరైన సమాచారం మరియు అవగాహనతో చట్టబద్ధమైన మార్గంలో విదేశాలకు వెళ్లేలా మార్గనిర్దేశం చేయాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైగ్రేషన్ మేనేజ్మెంట్ సెంటర్ పనితీరుపై జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల మంగళవారం సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమీక్ష సమావేశంలో మైగ్రేషన్ మేనేజ్మెంట్ సెంటర్ ద్వారా ఇప్పటివరకు అందించిన సేవలు, నమోదైన కేసులు, పరిష్కరించిన సమస్యలు, ప్రస్తుతం పెండింగ్లో ఉన్న కేసులు, విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వలసదారులకు అందిస్తున్న సహాయం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విదేశాలకు వెళ్లే ప్రతి ఒక్కరూ ముందుగానే సంబంధిత దేశంలోని ఉద్యోగం, వీసా, నియామక సంస్థ, ఏజెంట్, జీతభత్యాలు, వర్క్ పర్మిట్ తదితర అంశాలపై పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. సరైన సమాచారం లేకుండా విదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడే పరిస్థితులు రాకుండా ముందస్తు అవగాహన కల్పించడంలో మైగ్రేషన్ మేనేజ్మెంట్ సెంటర్ కీలక పాత్ర పోషించాలని తెలిపారు. మైగ్రేషన్ మేనేజ్మెంట్ సెంటర్కు వస్తున్న కేసుల స్వభావం, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ శాఖల సమన్వయంతో పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అవసరమైన సందర్భాల్లో ఏపీ ఎన్ఆర్టీ (ఫ్రాచీ=) సహకారాన్ని మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మైగ్రేషన్ మేనేజ్మెంట్ సెంటర్ మేనేజర్ గోళ్ళ రమేష్ మాట్లాడుతూ, సెంటర్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 400కు పైగా కేసులు నమోదు కాగా, వాటిలో 270కు పైగా కేసులకు పరిష్కారం చూపించినట్లు తెలిపారు. మిగిలిన కేసులను కూడా సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. విదేశాలకు వెళ్లే ముందు ప్రతి ఒక్కరూ మైగ్రేషన్ మేనేజ్మెంట్ సెంటర్ను సంప్రదించి తమ ప్రయాణానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని సెంటర్ నోడల్ అధికారి వీర్ల సుబ్బారావు సూచించారు. సెంటర్ సిబ్బంది అందుబాటులో ఉండి అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తారని, వారి మార్గదర్శకత్వంతో ముందుకు వెళ్లడం ద్వారా అనేక సమస్యలను ముందుగానే నివారించవచ్చని తెలిపారు. మైగ్రేషన్ మేనేజ్మెంట్ సెంటర్ ద్వారా వలసదారులకు అందిస్తున్న సేవలను జిల్లా కలెక్టర్ అభినందించారు. సెంటర్లో పనిచేస్తున్న సిబ్బంది చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో సేవలు కొనసాగించాలని సూచించారు. ప్రతినెలలో 15 రోజులకోసారి జిల్లా రెవిన్యూ అధికారితో సమన్వయం చేసుకొని మైగ్రేషన్ మేనేజ్మెంట్ సెంటర్ రివ్యూ మీటింగ్ జరుపుకోవాలని ఎం ఎం సి పనితీరును మెరుగుపరచుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. సుబ్బారావు, మైగ్రేషన్ మేనేజ్మెంట్ సెంటర్ మేనేజర్ గోళ్ళ రమేష్, పీడీ--ఐసీడీఎస్ కె. నాగమణి, ఎస్జీఎస్డబ్ల్యూఎస్ అధికారి విజయలక్ష్మి, డిపి ఆర్ ఓ సిహేచ్ శ్రీనివాస్,కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగలక్ష్మమ్మ, కడియాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

బాలికల పాఠశాలకు కూల్డ్--హాట్ వాటర్ డిస్పెన్సర్ వితరణ

అనపర్తి అక్టోబర్ 6 (జి ఎస్ బి వార్త) స్థానిక పీఎం శ్రీ ద్వారంపూడి బుల్లెమ్మాయి బాలికల ఉన్నత పాఠశాలకు తాడి ధన కృపారెడ్డి--సత్యవేణి దంపతులు, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కూల్ అండ్ హాట్ వాటర్ డిస్పెన్సర్ను బహూకరించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణతో పాటు తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో అందించిన ఈ కానుక పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థినుల విద్యాభివృద్ధితో పాటు వారి ఆరోగ్యం, సంక్షేమం పట్ల శ్రద్ధ చూపుతూ పాఠశాలకు వాటర్ డిస్పెన్సర్ను అందించడం అభినందనీయమన్నారు. సమాజాభివృద్ధిలో దాతల పాత్ర విశిష్టమైనదని, విద్యాసంస్థలకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం ద్వారా విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థినుల అవసరాన్ని గుర్తించి కూల్ అండ్ హాట్ వాటర్ సౌకర్యాన్ని సమకూర్చిన ధన కృపారెడ్డి--సత్యవేణి దంపతులకు, వారి కుమార్తెలకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలకు అందించిన ఈ వాటర్ డిస్పెన్సర్ విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ముఖ్యంగా వేసవి కాలంలో చల్లని నీరు, అవసరమైన సమయంలో వేడి నీటిని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ఉపకరిస్తుందని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల సౌకర్యాల కోసం ముందుకు వచ్చే దాతల సహకారం పాఠశాల అభివృద్ధికి మరింత బలాన్నిస్తుందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యాదానం ఎంత మహోన్నతమో, విద్యాసంస్థలకు అవసరమైన సౌకర్యాలను సమకూర్చడం కూడా అంతే ప్రశంసనీయమైన సేవా కార్యమని పేర్కొన్నారు. విద్యార్థినుల సౌకర్యార్థం దాతలు అందించిన ఈ ఉపకరణం వారి సేవాభావానికి, సామాజిక బాధ్యతకు నిదర్శనమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఇతరులు స్ఫూర్తి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ డి. వసుమలు, వైస్ చైర్మన్ వి. పార్వతి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

రంపచోడవరం(జిఎస్ బి వార్త) : కాకవాడ, రాకోట గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ఏర్పాట్ల పరిశీలన -- జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ దిశానిర్దేశం పోలవరం జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గారు ఈ నెల 8వ తేదీన కాకవాడ, రాకోట గ్రామాల్లో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ డొనక పృథ్వీ రాజ్ కుమార్, ఇతర అధికారులు మంగళవారం కాకవాడ, రాకోట గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ పర్యటన ప్రాంతాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు క్షేత్రస్థాయిలో దిశానిర్దేశం చేశారు. ఉప ముఖ్యమంత్రి పర్యటించే హెలిప్యాడ్ ప్రదేశం, శంకుస్థాపన చేయనున్న ప్రదేశం, ప్రజా సమావేశ వేదిక తదితర ప్రాంతాలను పరిశీలించి ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. పర్యటన సందర్భంగా కాకవాడ, రాకోట, పరసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ప్రధాన రహదారులు, పర్యటన ప్రాంతాలు, ప్రజా సమావేశ ప్రాంగణం పరిసరాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి ప్రాంతాల వారీగా బాధ్యతలు కేటాయించారు. 5, 6, 7 పాయింట్లలో పారిశుధ్య, ఇతర ఏర్పాట్లను సంబంధిత సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. మారేడుమిల్లి ఎంపీడీవో ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తూ కాకవాడ, పరసర గ్రామాల్లో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఇందులో భాగంగా తుప్పుపట్టిన పాత విద్యుత్ స్తంభాలు, వాలిన స్తంభాలను సరిచేయడంతో పాటు అవసరమైన చోట కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. పర్యటన మార్గంలో విద్యుత్ సంబంధిత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రజా సమావేశం నిర్వహించనున్న ప్రాంగణంలో మైదానం సిద్ధం చేసే పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం నాలుగు యంత్రాలు, సహాయక వాహనాలతో భూమిని చదును చేసే పనులు జరుగుతున్నాయి. సభా వేదిక, టెంట్లు, ప్రజలకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను కూడా ఏకకాలంలో కొనసాగిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లపై ఓఎస్డీ (అడ్మిన్) జావలి, ఎస్డీపీవో రంపచోడవరం, సీఐ రంపచోడవరం తదితర పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హెలిప్యాడ్, రాకోట గ్రామంలో శంకుస్థాపన చేయనున్న ప్రదేశం, ప్రజా సమావేశ వేదికలను సందర్శించి, బందోబస్తు, వాహనాల రాకపోకలు, ప్రజల ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ సూచించారు.

వచ్చే మంగళవారం నుండి గ్రామాలలో విస్తృత తనిఖీలు చేస్తా

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరిక

కాకినాడ,అక్టోబర్ 6:(జిఎస్ బి వార్త) : గ్రామ పంచాయతీ లలో పారిశుధ్య నిర్వహణ తీరుపై వచ్చే మంగళ వారం నుండి క్షేత్రస్థాయి లో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగు తుందని,విధుల పట్ల నిర్లక్ష్యం వహించే పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరిం చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి ఎంపీడీవో లు,ఆర్.డబ్ల్యూ.ఎస్ పంచాయతీరాజ్ ఇంజనీర్లు మరియు డ్వామా పథక సంచాలకులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న పలు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల పురో గతిపై ఆయన శాఖల వారీగా సమగ్ర సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వచ్చే మంగళవారం నుండి ప్రతి గ్రామంలో కలెక్టర్ తో పాటు అధికారులు కనీసం 2 గంటల పాటు సమయం వెచ్చించి పారిశుధ్య నిర్వ హణను పరిశీలించడం జరుగు తుందన్నారు.?క్షేత్రస్థాయి పరిశీలనలో ఏమైనా లోపాలు,నిర్లక్ష్యం కనిపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. వివిధ అభివృద్ధి పనులు జలధార – జలహారతి కింద ప్రతిపాదించిన పనులలో వారం వారం నిర్దేశిత పురోగతిని తప్పనిసరిగా సాధించాలన్నా రు.జలజీవన్ మిషన్, OHSR ట్యాంకుల నిర్మాణం, సింగిల్ విలేజ్ స్కీమ్లు, రిట్రోఫిట్టింగ్ పైప్లైన్లు, కుళాయిల ఏర్పాటు, కమ్యూనిటీ సోక్ పిట్ల నిర్మా ణాలను వేగవంతం చేయాలన్నారు.ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన (గ్రహీూ౯) కింద పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను రాబోయే 2 రోజులలో అప్లోడ్ చేయాలన్నారు.?జిల్లా పరిషత్ నిధులు, డి.ఎం.ఎఫ్ (DMF) నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ఏ పి ఎమ్ ల సమన్వయం తో మరింత మందిని ఈ ప్రక్రియలో భాగస్వాములను చేయాలన్నారు. స్వర్ణ గ్రామ – స్వర్ణ వార్డు' సచివాలయాల పరిధిలో ప్రజలకు నూటికి నూరు శాతం సంతృప్తికరమైన సేవలు అందించాలన్నారు.?ప్రభుత్వం నిర్దేశించిన 4 రకాల సర్టిఫికేట్లను కేవలం 'మన మిత్ర' యాప్ ద్వారానే జారీ చేయాలన్నారు?... NPCI మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసి, ప్రభుత్వ పథకాల లబ్ధిని ప్రత్యక్ష నగదు బదిలీ (ఐడీ) విధానంలో అందించాల న్నారు.?పౌరుల పెండింగ్ ఈ-కేవైసీ (e-KYC) ని పూర్తి చేయడంతో పాటు, బయో మెట్రిక్ విధానాన్ని సమర్థ వంతంగా అమలు చేయా లన్నారు.?పోస్టల్ శాఖ మరియు కామన్ సర్వీస్ సెంటర్ల (జూజ) సమన్వయంతో జిల్లాలోని 31,000 మంది పిల్లలకు 102 ప్రత్యేక కిట్ల ద్వారా ఆధార్ నమోదు పూర్తి చేయాలన్నారు.?స్వచ్ఛ భారత్ మిషన్ కింద ప్రతిపాదించిన కమ్యూ నిటీ శానిటరీ కాంప్లెక్స్లు మరియు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణా లను వేగవంతం చేసి విని యోగంలోకి తీసుకురావాల న్నారు. లైబ్రరీ పన్నుల వసూలు ప్రక్రియను నిబంధనల ప్రకారం జిల్లా కేంద్రానికి బదిలీ చేయా లన్నారు. సమావేశంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ మహమ్మద్ అబ్దుల్లా మదిన్, డ్వామా పథక సంచాలకులు ఎస్. మధుసూదన్, SGSW నోడల్ అధికారి జె. వేణుగో పాల్, జలవనరుల శాఖ ఈఈ శేషగిరిరావు తదితర ఉన్నతా ధికారులు పాల్గొన్నారు.

తూర్పు - పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు..

-ఈఆర్ఓ,కాకినాడ డీఆర్వో డా.డి.తిప్పేనాయక్

కాకినాడ,అక్టోబర్ 06:(జిఎస్ బి వార్త) : తూర్పు- పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజక వర్గానికి సంబంధించి నూతన ఓటర్ల జాబితా రూపకల్పనకు ఉపాధ్యాయ అసోసియేషన్ ప్రతినిధులు తమ సహకారాన్ని అందించాలని తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గ ఈఆర్ఓ,కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్ కోరారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో తూర్పు- పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజక వర్గానికి సంబంధించి నూతన ఓటర్ల జాబితా రూపకల్పనపై వివిధ ఉపాధ్యాయ అసోసియేషన్ ప్రతినిధులతో డి ఆర్ ఓ... జిల్లా విద్యాధికారి పి.రమేష్,డీఈవో జె.రాంబాబు తదితరులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ.. త్వరలో ఖాళీగా కానున్న తూర్పు -పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గ స్థానానికి ఎన్నిక నిర్వహించేందుకు అవసరమైన ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ కు సంబంధించి గత నెలలో నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు.అర్హులైన ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఓటు నమోదు చేసుకునేందుకు 2026 నవంబర్ 06వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. అలాగే నవంబర్ 25న డ్రాఫ్ట్ ఓటరు జాబితాను ప్రచురించడం జరుగు తుందని వివరించారు. ఈ డ్రాఫ్ట్ జాబితా పై క్లెయిమ్స్, అబ్జెక్షన్స్ ను నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. వచ్చిన అభ్యంతరాలు అన్నిటిని డిసెంబర్ 25 వ తేదీ నాటికి పరిష్కరించి, 2026 డిసెంబర్ 30న తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరుగుతుందని ఈఆర్వో వెల్లడించారు. ఓటు నమోదుకు సంబంధించి ఫాం-19 ను ఎంపీడీవో, తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాలలో అందుబాటులో ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియకు సంబంధించి అధికారులకు..ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ అంతా సజావుగా జరిగేందుకు ఆయా ఉపాధ్యాయ అసోసియేషన్ ప్రతినిధులు తమ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎలెక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం వివిధ ఉపాధ్యాయ అసోసియేషన్ ప్రతినిధులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వర్మీ కంపోస్ట్ తయారీ విధానం పై అవగాహన

అనపర్తి అక్టోబర్ 6 (జి ఎస్ బి వార్త) వర్మీ కంపోస్టు తయారీ విధానం, తడి చెత్త పొడి చెత్త ను వేరు చేసే ప్రక్రియ బిన్ - బ్యాగ్ విధానంపై అవగాహన కల్పించేందుకు మండలంలోని కుతుకులూరు లో మంగళవారం అధికారులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కుతుకులూరు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద జరిగిన ఈ సమావేశంలో మండలంలోని 11 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న హరిత రాయబారి (గ్రీన్ అంబాసిడర్లు) (గ్రీన్ గార్డులకు, పంచాయతీ డెవలప్మెంట్ అధికారులకు, సిబ్బందికి వర్మీ కంపోస్టు తయారు, తడి పొడి చెత్త సేకరణ పై అవగాహన కల్పించారు. ప్రతి ఇంట్లోనూ తడి పొడి చెత్తను వేరు చేయించి తడి చెత్తను హరితరాయబారుల ద్వారా ఎస్ డబ్ల్యు పి సి షెడ్ నకు తరలించి వర్మీ కంపోస్టు తయారు చేయించవలసిందిగా ఆదేశించారు. దీనివల్ల స్వచ్ఛ రథముకు ఖర్చులు తగ్గుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎమ్. ప్రేమ్ కుమార్, ఎంపీడీవో ఎమ్.రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ డి.వి.ఎస్.అనిల్ కుమార్, డిప్యూటీ మండల పరిషత్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ విస్తరణ అధికారి ఎస్.ఎస్.ఎన్.జి.ఐ. పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు, బాలికల భద్రత అందరి బాధ్యత: నారాయణ కళాశాలలో పోలీసుల అవగాహన సదస్సు

కాకినాడ సిటీ అక్టోబర్ 6 జి ఎస్ బి వార్త : మహిళలు, బాలికల భద్రత పట్ల సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కాకినాడ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై బి. ఏలీయా పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందుమాధవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నగరంలోని వెంకటనగర్ నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా భద్రత, బాల్య వివాహాల నివారణ, సైబర్ మోసాలు, చదువు ప్రాముఖ్యత తదితర అంశాలపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఏలీయా మాట్లాడుతూ, బాల్య వివాహాలను ప్రోత్సహించకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఆడపిల్లలు ఆత్మరక్షణ (సెల్ఫ్ డిఫెన్స్) మెళకువలు నేర్చుకోవడం ద్వారా ఆపద సమయాల్లో ధైర్యంగా ఎదుర్కోవచ్చని తెలిపారు.ఆపదలో ఉన్నప్పుడు పోలీసులు వెంటనే స్పందించేలా వివిధ టోల్ఫ్రీ నంబర్లను విద్యార్థులకు వివరించారు అత్యవసర సహాయం కోసం 112 నెంబర్ కు సైబర్ క్రైమ్ ఫిర్యాదులకు 1930 నెంబర్కు మహిళా భద్రత ఉ సహాయం కోసం 181 నెంబర్కు బాలల రక్షణ కోసం (చైల్డ్లైన్)1098 నెంబర్కు తెలిపారు ఆన్లైన్ మోసాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అపరిచితులకు బ్యాంకు ఖాతా వివరాలు, పాస్వర్డ్లు, ఓటీపీలు ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని స్పష్టం చేశారు. అలాగే వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వల్ల సైబర్ నేరగాళ్ల బారినపడి ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే '1930'కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర వేళల్లో పోలీసుల సత్వర సహాయం కోసం 'శక్తి యాప్'ను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, కళాశాల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎంపీ ఇంటి వద్ద స్కీం వర్కర్లు

కనీస వేతనం 26వేలు చెల్లించాలని డిమాండ్

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నినాదాలు

కాకినాడ, (జిఎస్ బి వార్త): అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజన పథక కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26వేలు చెల్లించాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరియు ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ఇంటికి నాగమల్లి తోట జంక్షన్ నుండి ర్యాలీగా ఇంటి వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు ఉద్యమకారులకు మధ్య తోపులాట జరిగింది. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీ అనుచరులకు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు జి బేబీరాణి, కాకినాడ జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, అంగన్వాడీ, ఆశా సంఘాల ప్రధాన కార్యదర్శులు చంద్రావతి, చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ, 2014 మొదలుకొని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం తదితర స్కీమ్ వర్కర్లకు ఒక్క రూపాయి వేతనం కూడా కేంద్రం పెంచలేదని విమర్శించారు. ఈ 12 ఏళ్ల కాలంలో ధరలు విపరీతంగా పెరిగి జీతాలు సరిపోక స్కీమ్ వర్కర్ల కుటుంబాలు అప్పులపాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాలంలో అంబానీ, అదానీ మోడీ స్నేహితులైన పెట్టుబడిదారుల ఆస్తులు వందల రెట్లు పెరగడాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎన్డీఏ లో భాగస్వామి అయిన రాష్ట్ర ప్రభుత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల నుండి వేతనాలు పెంచకపోవడాన్ని తప్పుపట్టారు. ఎంపీలు ఎమ్మెల్యేల వేతనాలు ప్రతి మూడేళ్లకు ఒకసారి పెంచుకుంటున్నప్పుడు, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రాణాలకు తెగించి సామాన్య ప్రజలకు, దళితులకు, పేద పిల్లలకు సేవలు అందించే స్కీమ్ వర్కర్ల సమస్యలు పెంచకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ గారు స్కీం వర్కర్ల సమస్యలపై పార్లమెంటులో గళమెత్తి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పెంచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వేతనాలు పెంపుదలపై నిర్ణయం తీసుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. డిసెంబర్ 1 నుండి 3 వరకు ఢిల్లీ ముట్టడికి సిద్ధపడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రమణ, జిల్లా సహాయ కార్యదర్శి దారపురెడ్డి క్రాంతి, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, టి రాజా, సత్యనారాయణ, కన్నె నాగేశ్వరరావు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దడాల పద్మ, ధనలక్ష్మి, నాగమణి, ఎస్తేరు రాణి, రాజేశ్వరి, ఎస్. కె. జ్యోతి, బుల్లెమ్మ, సునీత, జిల్లా కోశాధికారి రామలక్ష్మి, మంగా దేవి, భవానీ, లక్ష్మీ, వై. రాజేశ్వరి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాయుడు నాగలక్ష్మి, నొక్కు లలిత, భారతి ప్రియ, లంకా దుర్గాదేవి, ఎం.లక్ష్మీ, నిట్ల ఉమాదేవి, చెక్కల వేణి, మలకా నాగలక్ష్మి, అంకాడి పద్మావతి, రెడ్డి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

రూరల్ మీడియా హౌస్ ఆఫ్ కాకినాడ రూరల్ నూతన కార్యవర్గం ఎన్నిక... అధ్యక్షులు గా పైల శ్రీనివాసు

కాకినాడ రూరల్, అక్టోబర్ 6, :(జిఎస్ బి వార్త): మంగళవారం కాకినాడ రూరల్ లో స్థానిక పాత్రికేయుల సమక్షంలోమీడియా హౌస్ ఆఫ్ కాకినాడ రూరల్ ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని బ్యాలెట్, ఎన్నిక ద్వారా ఎన్నుకున్నారు. పాత్రికేయుల సంక్షేమం, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది. గౌరవ అధ్యక్షులుగా కె. దైవ (సిటీ న్యూస్),అధ్యక్షులుగా పైల శ్రీనివాసు (6 టీవీ),ప్రధాన కార్యదర్శిగా పి. త్రిమూర్తులు (హెచ్ఎంటీవీ), కోశాధికారిగా ఎం. సత్యనారాయణ (వార్త) ఉపాధ్యక్షులుగా వల్లూరి రవి (వైఎస్ఆర్), పి. శ్రీహరి (99 టీవీ),సహాయ కార్యదర్శులుగా కె.సుబ్రమణ్యం (ఎన్ ఎస్ టీవీ), పి.రమేష్ బాబు (ఏసీటీ ఛానల్),గౌరవ సలహాదారులుగా దాసరి శ్రీనివాస్ (ఈనాడు), బొండాడ శ్రీహరి (టీవీ 7) ఎన్నికయ్యారు..నూతనంగా ఎన్నికైన ప్రతినిధులను తోటి జర్నలిస్టులు, పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కాకినాడ రూరల్ పరిధిలోని జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.

హేవలాక్ వంతెన అభివృద్ధితో రాజమహేంద్రవరం పర్యాటకానికి కొత్త శోభ

రూ.42.86 కోట్లతో SASCI నిధులతో అభివృద్ధి పనులు - ఎమ్మెల్సీ సోము వీర్రాజు

రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : గోదావరి తీరంలోని చారిత్రక హేవలాక్ వంతెనను అంతర్జాతీయ స్థాయి పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు మంగళవారం పర్యాటక శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రూ.42.86 కోట్ల SASCI నిధులతో కొనసాగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. వంతెనపై సుమారు 2.7 కిలోమీటర్ల మేర ఏర్పాటు చేస్తున్న పాదచారుల మార్గం, గ్లాస్ ఫ్లోరింగ్, ఆకర్షణీయమైన ఎల్ఈడీ డైనమిక్ లైటింగ్, సౌండ్ అండ్ లైట్ ప్రదర్శనలు పర్యాటకులకు ప్రత్యేక అనుభూతిని అందించనున్నాయని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు, పిల్లల కోసం బ్యాటరీ వాహనాలు, ఫుడ్ కోర్టులు, క్రాఫ్ట్ బజార్, ఓపెన్ ఎయిర్ థియేటర్ వంటి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో రాష్ట్రంలో పర్యాటక, మౌలిక వసతుల అభివృద్ధికి ఊతం లభిస్తోందని సోము వీర్రాజు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతున్నాయని తెలిపారు. కూటమి ఐక్యతను కాపాడుకుంటూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అభిప్రాయ భేదాలను పక్కనపెట్టి ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. ఈ పరిశీలనలో పర్యాటక శాఖ అధికారులు, ఇంజినీరింగ్ విభాగాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.